నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం
06 మే
2024
పేజీలు 12

గుంటూరు
పల్నాడు

- భారీగా తరలివచ్చిన శ్రేణులు
- ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు ఎక్కుపెట్టిన పవన్
- కూటమి గెలుపు ఖాయమని వ్యాఖ్య

రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సాగుతున్న అరాచకాలకు స్వస్తి పలకాలంటే తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కోరారు. తన హెలికాప్టర్ దిగాలని తయారు చేసిన ల్యాండింగ్ స్థలాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు అరాచకం గా ధ్వంసం చేయటాన్ని ఆయన తప్పు పట్టారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇసుక గ్రావెల్ గ్రావెల్ మాఫియా ద్వారా రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన ఆరోపించారు. తెదేపా అభ్యర్థులైన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ల పెమ్మసాని చంద్రశేఖర్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

.. 3లో

# రాక్షస పాలన నుంచి విముక్తి



## ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిపై
# బదిలీ వేటు

- సీనియర్లను పక్కన పెట్టి మరీ డిజిపి బాధ్యత
- ఎన్నికలతో సంబంధం లేని విధులు అప్పగించాలని ఆదేశం
- కింది ర్యాంకు అధికారికి బాధ్యతలు ఇవ్వండి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిపై కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. డీజీపీని తక్షణమే బదిలీ చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. కింది ర్యాంకు అధికారికి బాధ్యతలు అప్పగించాలని ఈసీ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆయనకు ఎన్నికల విధులు అప్పగించకూడదని స్పష్టం చేసింది. సోమవారం ఉదయం 11 గంటలలోగా ముగ్గురు డీజీ ర్యాంకు అధికారుల జాబితా పంపాలని ఆదేశించింది. గత కొంతకాలంగా విపక్షాల నుంచి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో ఈసీ చర్యలకు ఉపక్రమించింది. డీజీపీ కేవీ రాజేంద్రనాథరెడ్డి తొలి నుంచి వైకాపా

మిగతా 3లో

# చంద్రబాబు మోసపూరిత మాటల నమొద్దు

- ప్రచార సభలో శివకుమార్ విమర్శ
- గజామాలతో స్వాగతం
- కొలకలూరులో అన్నాబత్తుని పుష్పకు అపూర్వ స్వాగతం
- మైనార్టీల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం





**తెనాలి,మేజర్ న్యూస్:** చంద్రబాబు చెప్పే మోసపూరిత మాటలను నమ్మే పరిస్థితిలో ఏపి ప్రజలు లేరని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని 1,39,2 వార్డులలో మహా పాదయాత్ర కొనసాగించారు.వైవిఆర్ కాలనీలో మొదలైన పాదయాత్ర పెరంటాలమ్మ గుడి మీదగా అయ్యర్ పేట,లింగరావు సెంటర్,లూదరన్ చర్చి మీదగా రజకచెరువు వరకు సాగింది.తొలుత కౌన్సిలర్లు గెడ్డేటి సురేంద్ర,జాన్సీవాణి ఆధ్వర్యంలో భారీ గజామాలతో లింగరావు సెంటర్ వద్ద సత్కరించారు.అనంతరం బాణసంచా కాల్చారు.గుర్రాలతో విన్యూత్నంగా ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు హారతులు పలికారు. ఈ సందర్భంగా అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ చంద్రబాబు చెప్పే మోసపూరిత మాటలను నమ్మే పరిస్థితిలో ఆంద్రప్రదేశ్ ప్రజలు లేరన్నారు.దేశంలోనే మన్ననలు పొందిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఎన్ని కుయుక్తులు చేసిన 2024లో వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని చెప్పారు. ఎమ్మెల్యేగా నన్ను ఎంపీగా కిలారి రోశయ్యను గెలిపించాలని అభ్యర్ధించారు.గత ప్రభుత్వాలు ఏర్పాటు చేయని పథకాలను వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారని చంద్రబాబు

మిగతా 3లో

# గల్లా మహాలక్ష్మికి నివాళి



తుళ్లూరు మేజర్ న్యూస్.రాజధాని అమరావతిలోని తుళ్లూరు మండలంహరిశ్చంద్రపురం గ్రామ మాజీ సర్పంచ్ గల్లా వెంకటేశ్వర్లు భార్య మహాలక్ష్మి ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. మహాలక్ష్మి వర్ధంతి కార్యక్రమం ను ఆదివారం నిర్వహించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్,జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్,చైర్ పర్సన్ రాయపాటి శ్రీనివాస్, కూచిపూడి విజయ,తాడికొండ నియోజక వర్గ కాపునాడు అధ్యక్షులు దాసరి రంగారావు, మేరీ మాత ఇంగ్లీష్ మీడియం యాజమాన్యం తదితరులు మహాలక్ష్మి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంకుమారుడు గల్లా శంకరరావు ను పరామర్శించారు.

# జగనన్నను ఆదరించండి : మేకతోటి



తుళ్లూరు మేజర్ న్యూస్.. సంక్షేమ ఫలాలను పేదల దరి చేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని తాడికొండ వైసీపీ అభ్యర్థి మేకతోటి సుచరిత విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రం తుళ్లూరులో అయిన చెరువు దళితవాడల్లో ప్రజలను ఓట్లను అభ్యర్థించారు. ముందుగా లూథరన్ మరియు ఆర్ సి ఎం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి న్యాయం చేసామని, సంక్షేమ పథకాలను పేదలకు నేరుగా వారి ఇంటికి అందించే విధంగా పారదర్శకంగా పరిపాలన కొనసాగించామని అన్నారు. తప్పకుండా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రతి పేదవాడి గుండెల్లో జగన్మోహన్ రెడ్డి చెరగని ముద్రవేశారని తెలిపారు. ఎన్ని శక్తులు ఏకమైన విజయం సాధించి తీరుతానని సుచరిత ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి బి శివారెడ్డి, గ్రామ వైసిపి అధ్యక్షుడు ఆలోకం సురేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ శృంగారపాటి సందీప్, చలివేంద్రం సురేష్, టి రమణారెడ్డి, కాకర్ల నాగేశ్వరరావు, నాయుడు నాగేశ్వరరావు ,కొప్పుల శేషగిరి, నేలపాటి నాగేంద్ర, డాక్టర్ కంతేటి అశోక్, కంతేటి వెంకటేశ్వర్లు తదితర వైసిపి నాయకులు ఆమె వెంట ఓట్లను అభ్యర్థించారు.

# శ్రీ మారుతి సేవేంద్ర సరస్వతీ స్వామి ఆరాధనా మహోత్సవం



గుంటూరు (సాంస్కృతికం ) మేజర్ న్యూస్ : స్థానిక మారుతి నగర్ మారుతీ దేవాలయంలో శ్రీ మారుతిసేవేంద్ర సరస్వతి స్వామి ఆరాధన మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది ఉదయం వేద పండితులు వంగర శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అలంకరణ జరిగాయి. ఈశ్వర ఆరాధన పూజ, తీర్థరాజ కలశ స్థాపన తో పూజ నిర్వహించారు. ప్రదోషకాల నందీశ్వర పూజా జరిగాయి. కార్యక్రమాలను ఆలయ కమిటీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు

# తాడికొండలో జంగాల ప్రచారం



తాడికొండ, మేజర్ న్యూస్ : గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి కామ్రేడ్ జంగాల అజయ్ కుమార్ ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. హొటల్లు, టీ స్టాళ్లు, మటన్, చికెన్ స్టాళ్లు, మెకానిక్ షెడ్లు, వ్యాపార దుకాణాలు మొదలైన చోట్ల ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా జంగాల అజయ్ కుమార్ మాట్లాడారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కుంటూ పడిందన్నారు. విభజన హామీలు నేటికీ అమలు కాలేదు అన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని, పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయాలని, విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ఆపాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాలు కాలంలో ఒక్క రూపాయి నల్లధనాన్ని వెనక్కు తీసుకురాలేదు అన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేశారని ఇక ఉద్యోగాలు ఎక్కడ నుండి వస్తాయని ప్రశ్నించారు. అవినీతిపరులను అందలం ఎక్కిస్తున్నారని మండిపడ్డారు. మతోన్మాద బిజెపితో టిడిపి, జనసేన, వైసీపీ ప్రభుత్వం కుమ్మక్కైందని దుయ్యపట్టారు. క్రైస్తవులు, ముస్లిములపై దాడులు నిత్య కృత్యం అయ్యాయన్నారు. కంకి ...కొడవలి గుర్తుపై తమ అమూల్యమైన ఓటును వేసి తమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్య దర్శి కాబోతు ఈశ్వర రావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జై చైతన్య ,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఏ అరుణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నా సర్ జి, సిపిఐ జిల్లా ఉపాధ్య క్షులు బైరాన్ పట్నం రామకృష్ణ, జిల్లా నాయకులు శరణం విజయ్, సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాల శివశంకర్ రావు, పార్టీ నాయకులు రేపూడి శ్రీనివాసరావు, గుర్రంకొండ సత్యానందం, ఖమ్మంపాడు దేవుని దయ,కే చెన్నకేశవులు, నండూరి జోజి, సొంగ రాయప్ప, బండి సాంబయ్య, సిపిఎం నాయకులు చింతల భాస్కరరావు, కే పూర్ణచంద్రరావు, బాణావత్ భద్రయ్య, జోజి, ప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# మంగళగిరిలో నారా బ్రాహ్మణి ప్రచార దూకుడు



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ ఆవరణలోని ఎకో పార్క్ ను నారా బ్రాహ్మణి సందర్శించారు. వాకర్స్ తో ముఖాముఖీ నిర్వహించారు. గడిచిన ఐదేళ్లుగా ఈ పార్క్ నిర్వహణకు తమ సొంత డబ్బులు పెట్టుకుంటు న్నామని ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం లేదని వాకర్స్ బ్రాహ్మణి దృష్టికి తీసుకొచ్చారు. పార్క్ ప్రవేశ రుసుము రద్దు చేయాలని,ట్రాక్ లు నిర్మించాలని, మంగళగిరిలో వాకర్స్ సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలం కేటాయించి షెడ్డు నిర్మించాలని వాకర్స్ కోరారు. సానుకూలంగా స్పందించిన బ్రాహ్మణి అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎకో పార్క్ ను మరో కేబీఆర్ పార్క్ లా తీర్చిదిద్దుతా మన్నారు. మంగళగిరి అభివృద్ధిపై నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టారని , ఇక్కడి ప్రజలందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మత్స్యకారులతో నారా బ్రాహ్మణి మాటామంతీ: మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకుంటామని, వారికి సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని నారా బ్రాహ్మణి భరోసా ఇచ్చారు. ఉండవల్లి కరకట్ట దగ్గర కృష్ణానదిలో చేపలు పట్టి అమ్మకం సాగించే మత్స్యకారులతో నారా బ్రాహ్మణి మాట్లాడారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు హయాంలో చేపలు పట్టుకునేందుకు రెండెకరాల స్థలం ఇచ్చారని గడిచిన ఐదేళ్లలో కనీసం ఇక్కడ మార్కెట్ కూడా ఏర్పా టు చేయలేదని మత్స్యకారులు వాపోయారు. కరోనా సమయంలో ప్రభుత్వం ఆదుకోకపోవ డంతో తిండి లేక అల్లాడుతున్న 4 వేల మందికి నారా లోకేష్ భోజనం పెట్టి, నిత్యావసర వస్తువులు అందించారని చెప్పారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని, చేపటల మార్కెట్ ఏర్పటు చేయాలని, వేట లేని సమయంలో ఉపాధి కల్పించాలని ,తమ బిడ్డల పెళ్లిళ్లు చేసుకోవ డానికి కల్యాణ మండపం కట్టించాలని మత్స్యకా రులు బ్రాహ్మ ణిని కోరారు. మత్స్యకారుల కష్టాలను చూసి బ్రాహ్మణి చలించిపోయారు. అధికారంలోకి రాగానే హామీలన్ని నెరవేరు స్తామని, ఉచితంగా ఇంటి స్థలాలతో పాటు కమ్యూనిటీ హాల్ కట్టించి ఇస్తామని చెప్పారు. మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబు అనేక పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని రాబోయే రోజుల్లో మరింత సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటారని ఆమె భరోసా ఇచ్చారు.

# వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణను గెలిపించడం ద్వారా సంక్షేమ పాలన కొనసాగుతుంది



పొన్నూరు మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి అభ్యర్థులు అంబటి మురళి కృష్ణ మరియు కిలారీ వెంకట రోశయ్య లను గెలిపించాలని కోరుతూ అంబటి మురళీకృష్ణ కుటుంబ సభ్యులతో పాటు కౌన్సిలర్లు స్థానిక అంటారు22,23 వార్డులలో ఆది వారం విస్తృత ప్రచారం చేశారు.పొన్నూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించు కోవటం ద్వారా పట్టణ అభివృద్ధి తో పాటు సంక్షేమ పాలనకు బాటలు వేయాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగాలంటే వైకాపా అభ్యర్థి లను గెలిపించాలని వారు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాక్షస పాలన తిరిగి మొదలవుతుందని సంక్షేమ పథకాలను ఎత్తివేస్తారని వారు తెలిపారు. నారా చంద్రబాబు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కు తారన్నారు .కల్లబొల్లి మాటలు వినవద్దని చెప్పిన పథకాలు ఏనాడు అమలు చేయలేదన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించాలని వారి కోరారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్య వైద్యం వ్యవసా య రంగాలలో సమూలమైన మార్పులు తీసుకురా వడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య వైద్యాన్ని దగ్గర చేయడంతో పాటు వ్యవసాయ రంగంలోని రైతులకు ,వ్యవసాయ కూలీలను ఆదుకున్నారని వారు అన్నారు. పేదలకు సంక్షేమ పాలన అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వాడు తెలిపారు .పేదలకు సర్కారు బడుల ద్వారా ఇంగ్లీష్ విద్య, అమ్మ ఒడి ఉన్నత చదువులు చదివే విద్య పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవన విదేశీ విద్య అందించడం ద్వారా వారి కృషిచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ప్రతిసారి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను కొనసాగించడంతోపాటు వాటి స్థాయిని మరింత పెంచే విధంగా రూపొందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ను ఒక బైబిల్ గా భగవద్గీతగా ఖురాన్ గా భావిస్తూ తప్పకుండా నూటికి నూరు శాతం అమలుపరిచే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా సుపరిపాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించుకోవడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమనవుతాయని వారు పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల వారికి మంచి జరుగుతుందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అంబటి మురళీకృష్ణ ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య లను గెలిపించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అంబటి మురళి కృష్ణ కుటుంబ సభ్యులు ప్రత్యూష, సందీప్ ,ప్రశాంతి లతోపాటు మాజీ కౌన్సిలర్లు గేరా కుమారి ,మొహమ్మద్ సలీమా బేగం, అనిల కుమారి, ఏఎంసీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు బొద్దులూరి రంగారావు, మిక్కిలి జాన్, పుట్ల అనిల్ కుమార్ ,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాక్షస పాలన నుండి విముక్తి...

**పొన్నూరు మేజర్ న్యూస్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు స్వస్తి పలకాలని **జనసేన అధినేత పవన్ కళ్యాణ్** కోరారు. రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనను స్వస్తి పలికేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి చోటా కూటమి అభ్యర్థులకు బ్రహ్మారథం పడుకున్నారని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆయనకు పేర్కొన్నారు. చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమ పాలన. ఏర్పాటు చేసేందుకు సమయం దగ్గర పడిందని ఆయన పేర్కొన్నారు. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిపై బదిలీ వేటు

**మొదటిపేజి తరువాయి**

కార్యకర్తలా పనిచేస్తున్నారన్న విమర్శలు మూటగట్టుకున్నారు. ప్రతిపక్షాలపై ఎన్ని దాష్టీకాలు జరుగుతున్నా ఆయన ఏ రోజూ పట్టించుకోలేదు. ప్రతిపక్ష నాయకులు, ప్రభుత్వ విధానాల్ని ప్రశ్నించేవారిని ఉక్కుపాదంతో అణచివేసేందుకు ప్రయత్నించారు. తప్పుడు కేసులు పెట్టి, అక్రమంగా అరెస్ట్‌లు చేయించారు. ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నించినవారి గొంతులు నొక్కారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినవారినీ కేసులతో వేధించారు. విపక్ష పార్టీలు, ఉద్యోగ సంఘాలు నిరసనకు పిలుపునిచ్చినా గృహ నిర్బంధాలు చేశారు. మాచర్లలో వైకాపా నాయకులు విధ్వంసానికి దిగి, తెదేపా నాయకుల ఇళ్లు, పార్టీ కార్యాలయాలకు నిప్పంటించి దమనకాండకు పాల్పడితే వాళ్లనే వెనకేసుకొస్తూ, ప్రతిపక్షానిదే తప్పన్నట్టుగా మాట్లాడారు. రాజధాని అమరావతి పరిరక్షణకు ఉద్యమిస్తున్న రైతులపై పోలీసులు అత్యంత కర్కశంగా వ్యవహరించారు. వైకాపా అరాచకాలపై ఫిర్యాదు చేసేందుకు విపక్ష పార్టీల్లో ఎంత ముఖ్యనేతలు వెళ్లినా ఆయన అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాతే విపక్ష నేతలకు ఆయన దర్శనభాగ్యం కలిగింది.

**సీనియర్లను పక్కనపెట్టి మరీ డీజీపీగా బాధ్యతలు..**

డీజీపీ హోదా కలిగిన 11 మంది సీనియర్ ఐపీఎస్ అధికారులను పక్కనపెట్టేసి మరీ కేవీ రాజేంద్ర నాథరెడ్డిని ఇన్‌ఛార్జి డీజీపీ (పోలీసు దళాల అధిపతి)గా నియమించిన జగన్ ప్రభుత్వం..రెండేళ్లుగా ఆయన్ను అదే హోదాలో కొనసాగించింది. పూర్తిస్థాయి (రెగ్యులర్) డీజీపీ ఎంపిక కోసం అర్హులైన అధికారుల వివరాలతో జాబితా పంపాలని కేంద్ర హోంశాఖ పదే పదే లేఖలు రాసినా ఖాతరు చేయలేదు. డీజీపీ నియామకం విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను పట్టించుకోలేదు. వడ్డించే వాడు మనవాడైతే అన్నట్లుగా.. సీనియారిటీలో అట్టడుగున ఉన్నప్పటికీ రాజేంద్రనాథరెడ్డిని ఇన్‌ఛార్జి డీజీపీగా పదవి వరించింది. 1992 బ్యాచ్ అధికారైన ఆయన అదనపు డీజీపీ నుంచి డీజీపీ హోదాకి పదోన్నతి పొందిన కొద్ది రోజుల్లోనే...పోలీసు దళాల అధిపతిగా నియమిస్తూ 2020 ఫిబ్రవరి 15న జగన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డీజీపీగా ఉన్న గౌతమ్ సవాంగ్‌ను ఆకస్మికంగా, అర్ధాంతరంగా ఆ పోస్టు నుంచి పక్కకు తప్పించి.. ఆ స్థానంలో ఇన్‌ఛార్జి డీజీపీగా కేవీ రాజేంద్రనాథరెడ్డిని నియమించిన జగన్ ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కింది.

# ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ను వాడుకోవాలి

**గుంటూరు, మేజర్ న్యూస్:** ఎన్నికల కమిషన్ నిర్దేశిత ప్రణాళిక ప్రకారం ఈ నెల 5 నుండి 8 వరకు ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు గుంటూరు తూర్పు నియోజకవర్గానికి ఏసి కాలేజిలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. ఆదివారం స్థానిక ఏసి కాలేజిలోని ఫెసిలిటేషన్ సెంటర్ ని కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వర్ ఎస్.పి.కార్తీక తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరితో కలిసి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ & ఆర్ఓ మాట్లాడుతూ, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుని వినియోగించుకోవడానికి అనువుగా ఏసి కాలేజి ఫెసిలిటేషన్ సెంటర్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కి దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు ముందుగా హెల్ప్ డెస్క్ లో తమ ఓటు వివరాలు తెలుసుకొని, ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో ఓటు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఓటర్లకు వీలుగా 6 కౌంటర్లు ఏర్పాటు చేశామని, వాటిలో 4 గుంటూరు తూర్పు నియోజకవర్గంకు 4, ఇతర జిల్లాల ఓటర్లకు 2 కౌంటర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని తెలిపారు. 5,6 తేదీల్లో పిఓ, ఏపిఓలు, మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ జరుగుతుందని, శిక్షణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ చేయడానికి ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. 7వ తేదీ ఓపిఓలు, 8వ తేదీ పోలీసులు, ఎన్నికల విధులు కేటాయించబడిన ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కి ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే ఎన్నికల విధుల్లో ఉండి ఫారం-12 దరఖాస్తు చేసుకొని ఉద్యోగులు ఈ నెల 7,8 తేదీల్లో రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# యాదవులకు అండగా టిడిపి

## జగన్ ప్రభుత్వంపై బీసీ సమావేశంలో పెమ్మసాని విమర్శలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరులోని స్థానిక ఏ కన్వెన్షన్ హాల్లో బీసీ సోదరుల ఆత్మీయ సమావేశం ఆదివారం సాయంత్రం జరిగింది. పెమ్మసాని చంద్రశేఖర్ గారు: యాదవ సోదరుల్లో ఎంతోమంది నాయకులను తయారుచేసిన ఘనత అన్న ఎన్టీఆర్, టిడిపికే దక్కుతుంది. ఈరోజుకు కూడా చంద్రబాబు గారు ఎక్కడికి వెళ్లినా యాదవ సోదరుడైన యనమల రామకృష్ణుడిని తన పక్కనే ఉంచుకుంటారు. అది యాదవ సోదరులకు చంద్రబాబు గారి ఇచ్చే గౌరవం. కానీ జగన్ ను చూస్తే పక్కన పెట్టుకోవడం సంగతి దేవుడెరుగు, కనీసం యాదవులకు గౌరవం ఇచ్చే పరిస్థితి కూడా లేదు. ఆ పార్టీలో ఉన్న యాదవ సోదరుల కైనా కనీసం కుర్చీ వేసి గౌరవిస్తున్నారా! లేదా! ఆ నాయకులే చెప్పాలి. వైసీపీలోకి కొత్తగా వెళ్లిన నాయకులు ఎవరైనా సరే సజ్జల కుమారుడు భార్గవరెడ్డి ఎలా చెప్తే అలా వింటేనే పార్టీలో ఉండాలట! నేను రాజకీయాల్లోకి స్వార్థం కోసం రాలేదు, పదవుల కోసం రాలేదు. భగవంతుడిచ్చిన జ్ఞానంతో నా చుట్టూ ఉన్నవారికి మంచి చేయాలని ఒకే ఒక ఆలోచనతో ఇక్కడికి వచ్చాను. జీవితంలో పేదరికం నుంచి బయటపడలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్న వారికి నాలాంటి వారి అవసరం ఉందని నమ్మి మీ ముందుకు వచ్చాను. పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధి లాగా పనిచేసేందుకు సంసిద్ధమై వస్తున్నాం. మా సేవలు ఎప్పుడు గుర్తుండేలా పని చేయాలనేదే మా ధ్యేయం. ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలానే బలమైన నిర్ణయంతో వస్తున్నాం. నాకు మీరు అందించే సహాయ సహకారాలను దృష్టిలో ఉంచుకొని మీ అందరి అభివృద్ధికి కృషి



చేస్తానని హామీ ఇస్తున్నాను.

**బోనబోయిన శ్రీనివాస్ యాదవ్..** యాదవులు ఏదైనా మాట ఇవ్వడానికి ఆలోచిస్తారేమో గాని, మాట ఇస్తే మాత్రం ప్రాణం పోయినా కట్టుబడి ఉంటారు. ఒకసారి సర్దుకుపోయి పని చేయడం మొదలుపెడితే విజయ తీరాలకు చేరేవరకు కృషి చేస్తాం. ఎన్డీఏ కూటమి విజయానికి మా సహకారం ఎప్పుడూ మీకు ఉంటుంది. టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అడక శ్రీనివాసరావు, యాదవ నాయకులు తట్టుకోల కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసపూరిత మాటల నమొద్దు

**మొదటిపేజి తరువాయి**

అబద్దాలు చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమనేది కల అని అన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన సీట్ల కంటే అధికంగా ప్రజలు ఇవ్వబోతున్నారని అది త్వరలోనే ఉందన్నారు. ఇక చంద్రబాబు రాజకీయ భవిష్యత్ అయిపోయిందని కొడుకు లోకేష్ ఒక దద్దమ్మని చేతకాని లోకేష్ ను రాజకీయాల్లోకి తెచ్చి చంద్రబాబు ఏమి చేయలనుకుంటున్నాడో అర్థంకావట్లేదన్నారు. ఆయన వెంటమున్సిపల్ వైస్ ఛైర్మన్ అత్తోట నాగవేణి,32వ వార్డు కౌన్సిలర్ మట్లపూడి సంధ్యారాణి,కొమ్ము రాయల్,మట్లపూడి రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

**కొలకలూరు మైనార్టీల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం**

రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో ఆదివారం గ్రామంలోని జెండా చెట్టు సెంటర్ వద్ద ముస్లిం మైనార్టీలు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రార్థనలు నిర్వహించారు. వైసీపీ నాయకులు అజ్గర్ అలీ ఆధ్వర్యంలో భారీ గజమాలతో శివకుమార్ ను సత్కరించారు. అనంతరం అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ విజయానికై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముస్లిం మైనారిటీలకు వైసీపీ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని చెప్పారు. మైనార్టీలకు వైసీపీ ప్రభుత్వం నిత్యం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రసాదం సురేష్,కోడూరు రమేష్,పినపాటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

**తెదేపా,జనసేన నుంచి వైసీపీలో చేరికలు**

స్థానిక వైసీపీ నాయకులు భవనం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 37వ వార్డుకి చెందిన బోడ బలరాం వారి మిత్ర బృందం 30 మందితో తెదేపా, జనసేనను వీడి ఆదివారం పార్టీ కార్యాలయంలో వైసీపీలో జాయిన్ అయ్యారు. వారికి పార్టీ కండువా కప్పి అన్నాబత్తుని శివకుమార్ ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పార్టీలో జాయిన్ అయ్యామని వారు తెలిపారు. శివకుమార్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**అన్నాబత్తుని పుష్పకు అపూర్వ స్వాగతం**

రూరల్ మండలం కొలకలూరులో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ సతీమణి పుష్పకు ఆదివారం గ్రామ దళితవాడలో అపూర్వ స్వాగతం పలికారు. బాణసంచా కాల్చారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఎన్నికలలో భాగంగా ఆమె దళితవాడలో ఇంటింటికి తిరిగి వైసీపీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆమె వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రసాదం సురేష్, కోడూరు రమేష్,మల్లవరపు బాబి,కోలంటి దాసు,పినపాటి అనిల్ కుమార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులపై మంగళగిరిలో శిక్షణ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గములో ఎన్నికల విధులకు కేటాయించబడిన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఆదివారం, నేడు మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలో ఎన్నికల విధులు ఏ విధంగా చేయవలనో అని 8 మంది మాస్టర్ ట్రైనర్స్ చేత రెండవ దశ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగినది. సదరు శిక్షణలో భాగంగా మొదటి రోజు 392 మంది ప్రిసైడింగ్ అధికారులకు మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద ఏ విధంగా పని చేయాలో అని మరియు ఈవీఎంల గురించి వివరంగా ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగినది. సదరు శిక్షణా కార్యక్రమమును ఈవీఎంస్ కమిషనింగ్ ప్రక్రియ రిటర్నింగ్ అధికారి వారి పర్యవేక్షణలో ఏ విదంగా చేయుచున్నారో అని ఎన్నికల పరిశీలకులు నీరజ్ కుమార్ పరిశీలించారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను నిర్మల హైస్కూల్ నందు నియోజకవర్గం వారీగా ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. తదుపరి మంగళగిరి నియోజకవర్గంలో ఓటు కలిగి, గుంటూరు జిల్లాలోని మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ రిసెప్షన్ సెంటర్ల కొరకు గుంటూరు జిల్లాలోని మిగిలిన ఆరు నియోజకవర్గాలకు ఆరు బృందాలను ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు . సదరు బృందాలకు ఉద్యోగుల నుంచి పోస్టల్ బ్యాలెట్ లను ఎలా తీసుకోవాలో దశల వారి ప్రక్రియను గూర్చి రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయం లో రిటర్నింగ్ అధికారి సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇచ్చారు.

# మద్యం, ఇన్నోవా సిస్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రూ.6,650/- ల విలువ గల 7.000 లీటర్ల మద్యం , రూ.10,00, 000/- విలువ గల ఒక ఇన్నోవా కార్, మంగళగిరి నియోజకవర్గ పరిధిలో రూ.28,524/-ల విలువ గల 571 పార్టీ పాంప్లెట్స్, టీ షర్ట్స్, రూ..4,660/- ల విలువ గల 7.55 లీటర్ల మద్యం, తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.1,47,360/- ల విలువ గల 198.7 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగింది. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో మే 05వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.3,11,70,891/-ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేయటం జరిగింది.

## డాక్టర్ ప్రజ్ఞాచారికి అన్నాబత్తుని పుష్ప సత్కారం



తెనాలి,మేజర్ న్యూస్: రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి శివకుమార్ సతీమణి పుష్ప ఇటీవల డాక్టరేట్ పొందిన సాహితీరత్న, కవి నూతక్కి పూర్ణప్రజ్ఞాచారిని ఏబిఎం చర్చి ఆవరణలో ఆదివారం శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక మాజీ వైసిపి ఎంపీపీ కోడూరు స్వప్న రమేష్,చెక్కా సీతమ్మ కొలకలూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రసాదం సురేష్,రావూరి జేవియర్,పినపాటి అనీల్, మల్లవరపు బాబి,సుద్దపల్లి వీరయ్య, పార్టీ అభిమానులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ని గెలిపించండి



తెనాలి, మేజర్ న్యూస్: బిజెపి తెలుగుదేశం పార్టీలు బలపరిచిన జనసేన పార్టీ తెనాలి నియోజకవర్గం అభ్యర్థి నాదెండ్ల అ మనోహర్ గారితో కలిసి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ తెనాలిలో ఆదివారం సాయంత్రం ప్రచార నిర్వహించారు.నాదెండ్ల మనోహర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.దారి పొడవున అభిమానులు పూలు జల్లుతూ భారీ పూలమాలలు వేసి స్వాగతం పలికారు.కార్యక్రమంలో మాజీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి,అమెరినేని రాజా,కన్నెగంటి మురళి,ఈదర పూర్ణచంద్,రావి చిన్ని, తదితరులు పాల్గొన్నారు.ఐతానగర్ లోని పాలాద్రి కాల్వ రోడ్డు నుండి ప్రారంభమైన ప్రచారం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ మెయిన్ రోడ్డు అంబేద్కర్ బొమ్మ, రావిచెట్టు బజారు, బాప్టిస్టు చర్చి, వై జంక్షన్,ఇంజనీర్స్ బజార్, కామయ్య కొట్టు మీదుగా వీఫర్నిచర్ మాల్ వరకు కొనసాగింది.

## భూ యాజమాన్య హక్కు చట్టం ప్రజల పాలిట శాపం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య హక్కు చట్టంను అమలు చేస్తే ప్రజల పాలిట శాపంగా మారుతుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ పి. కృష్ణయ్య పేర్కొన్నారు. జనచైతన్య వేదిక హాలులో భూ యాజమాన్య హక్కు చట్టం అమలు పూర్వ పరాలు – సమస్యలు అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ పి. కృష్ణయ్య ప్రసంగిస్తూ చట్టంలో చెప్పిన నిర్దిష్ట కాలంలో లీజులు, తనఖాలు, ఇతర అన్యాక్రా%ూ%తాలు, క్రయ విక్రయాలను భూమి ఆస్తి హక్కు అధికారి వద్ద నమోదు చేయడంలో ఆస్తి యాజమానులు విఫలమైతే ఆరు నెలల జైలు శిక్ష లేదా 50 వేల రూపాయల జరిమానా విధించడాన్ని తీవ్రంగా ఖండించారు. భూ హక్కుల నిర్ధారణ, వివాదాల పరిష్కారాలను స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయస్థానాలను నుంచి తొలగించి ,ప్రభుత్వ%ూ% వారి ఆధీనంలో ఉన్న వారి కనుసన్నలలో పనిచేసే రెవెన్యూ అధికారులకు పూర్తి అధికారాలను సంక్రమింప చేయటం ద్వారా అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమౌతాయన్నారు. ప్రజల ఆస్తులను రక్షించాల్సిన ప్రభుత్వాలు వాటిని భక్షించే విధంగా నిబంధనలు కొత్త చట్టంలో పొందుపరచడం ఆక్షేపనీయమన్నారు. హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసులు ప్రసంగిస్తూ ప్రపంచ బ్యాంక్ ఆదేశాల కనుగుణంగా నీతి అయోగ్ రూపొందించిన నమూనా చట్టానికి మరిన్ని కఠిన నిబంధనలు పొందుపరిచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూ హక్కు చట్టాలను రూపొందించడాన్ని అన్ని వర్గాల ప్రజలు నిరశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పౌర హక్కుల సంఘం నేత పి రాజారావు, ప్రోగ్రెసివ్ ఫోరం నేత పి వి మల్లికార్జునరావు, మానవత చైర్మన్ పావులూరి రమేష్, రేటు పేయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఓ. నారాయణరెడ్డి, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డిఏ ఆర్.సుబ్రహ్మణ్యం, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కె వి కె సురేష్, చిగురుపాటి రవీంద్రబాబు, చుక్కపల్లి రమేష్, హైకోర్టు న్యాయవాది వి వి లక్ష్మీనారాయణ తదితరులు ప్రసంగించారు.

# గుణం లేని నాయకులకే కులాల ప్రస్తావన



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ‘మనిషి కష్టంలో ఉన్నప్పుడు చేయి అందించటం, భుజం తట్టడం ఆత్మ బంధువు మాత్రమే చేయగలడు. అలాంటి ఆత్మ బంధువు, నీతి, నిజాయితీకి ఒక సంతకం నా అభిమాన నాయకుడు పవన్ కళ్యాణ్.’ అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన పర్యటనను పొన్నూరులో ఆదివారం నిర్వహించారు. స్థానిక ఐలాండ్ సెంటర్లో వారాహి యాత్ర నిర్వహించిన పవన్ ఎన్నికలను, ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ‘ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను జగన్ మోసగించారు. జగన్ ఈ ఐదేళ్ల పాలనలో పోలవరం లేదు, రాజధాని లేదు, ఉద్యోగాలు లేవు, ప్రజల బతుకు కు భరోసా లేదు. యావత్ ప్రజా జీవనాన్ని చిన్నాభిన్నం చేశారు. పొన్నూరుకు చెందిన ఇద్దరు నాయకులు వైసీపీ తరపున ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేస్తున్నారు. నోరు తెరిస్తే కులాల గురించి మతాల గురించి ఆ ఇద్దరు మాట్లాడుతున్నారు. గుణం లేని నాయకులే కులాల గురించి మాట్లాడతారు. మానవత్వం లేని మనుషులే మతాల మధ్యన చిచ్చు పెడతారు. ఎన్నికల పర్యటనల్లో ఎంతో బిజీ బిజీగా పవన్ కళ్యాణ్ పర్యటిస్తున్నారు. అయినా కానీ తాము అడిగామను మా కోసం పొన్నూరుకు వచ్చిన ఆయనకు మా కృతజ్ఞతలు.’ అని పెమ్మసాని ఈ సందర్భంగా తెలిపారు.

**ర్యాలీ జరిగింది ఇలా :** పొన్నూరులోని వీవర్స్ కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ఉదయం నుంచి అభిమానులు జనసేన కార్యకర్తలు వేలాదిగా పోటెత్తారు. 41 డిగ్రీలకు పైగా ఉన్న ఎండలు సైతం లెక్కచేయని అభిమానులు పవన్ కళ్యాణ్ రాక కోసం ఎదురుచూశారు. సుమారు 12 గంటల సమయంలో పవన్ కళ్యాణ్ తన హెలికాప్టర్లో హెలిపాడ్ వద్దకు చేరుకున్నారు. ఆయన రాకను పురస్కరించుకొని అభిమానులు కార్యకర్తలు జై పవన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం రోడ్డు మార్గం గుండా పొన్నూరు ఐలాండ్ సెంటర్ కు పవన్ తన అభిమానులతో కలిసి ర్యాలీగా చేరుకున్నారు. దారి పొడవునా అభిమానులు అంగరంగ వైభవంగా ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ నటించిన సినిమా పాటలతో రోడ్లన్నీ హోరెత్తగా, మహిళలు, వృద్ధులు, చిన్నారులు సైతం ఎండను లెక్క చేయక ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఐలాండ్ సెంటర్లో అప్పటికే సిద్ధంగా ఉన్న వారాహి వాహనంపైకి పవన్తో పాటు గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కూడా చేరుకున్నారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో క్రికెటర్ అంబటి రాయుడు, జిల్లా బిజెపి నాయకుడు వనమా నరేంద్ర వర్మ తదితర నాయకులు కూడా పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులను కంటికి రెప్పలా కాపాడుకుంటా - గల్లా మాధవి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఐదేళ్ల వైసిపి పాలనలో అన్యాయానికి గురైన విశ్వ బ్రాహ్మణులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గల్లా మాధవి అన్నారు. ఆదివారం ఉదయం లక్ష్మీపురం, చైతన్యపురికాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం అమరావతి రోడ్డులోని ఎ1 కన్వెన్షన్ హాలులో జరిగిన విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవి గెలుపు కోరుకుంటూ పూజించిన పవిత్ర వస్తువులను ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి మాట్లాడుతూ... విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి తమవంతు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో జగన్ పాలనలో ప్రజలను పీల్చిపిప్పిచేస్తున్నారని అన్నారు. ఐదేళ్ల రాష్ట్రంలో ప్రజలు నరకయాతన పడ్డారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న అనిశ్చిత పరిస్థితి నుండి బయటపడాలంటే మంచి వ్యక్తిత్వం ఉన్న నాయకులు రావాలని అన్నారు. ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు గురిచేసిన వైసిపికి ఓటు వేస్తే రానున్న రోజుల్లో అభివృద్ధి దొరకదని పేర్కొన్నారు. పశ్చిమలో వ్యక్తిత్వం ఉన్న బిసి మహిళగా తాను ఎన్నికల్లో టిడిపి తరుపున పోటీలో ఉన్నానని చెప్పారు. అధినేత చంద్రబాబునాయుడు ఆశీస్సులు అందుకున్నానని, గురుకృపతో గెలవబోతున్నానని పేర్కొన్నారు. పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి శ్రీరత్న మాట్లాడుతూ గుంటూరు పార్లమెంటు పరిధిలో టిడిపి అభ్యర్థులందరినీ గెలిపించాలని కోరారు. గుంటూరు కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ మాట్లాడుతూ తాను ఎన్నో సంవత్సరాలుగా రాజకీయాలు చూస్తున్నానని, గల్లా మాధవి లాంటి




వ్యక్తిత్వం ఉన్న మహిళను ఇంతవరకు చూడలేదని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో బిసిలకు గుర్తింపు లేదని అన్నారు. వారికి మాటలు చెప్పడం తప్ప చేసిందేమీ లేదని పేర్కొన్నారు. బిసి కులానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులను కలవడానికి ఇష్టపడని, మాట్లాడని సిఎంను ఈ ఐదేళ్లలో చూశానని అన్నారు. ఇటువంటి నియంతను గతంలో చూడలేదని పేర్కొన్నారు. వాళ్ళ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులతో మాత్రమే మాట్లాడుతారని, అటువంటి వ్యక్తులను గెలిపించుకుంటే రానున్న కాలంలో బిసిలకు భవిష్యత్ ఉండదని చెప్పారు. నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి మాట్లాడుతూ... గల్లా మాధవి గెలుపు ద్వారానే కులానికి గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. గతంలో వచ్చిన అనేక మంది అభ్యర్థులు తమకు ఓట్లేసి తెలిపించండి ఏదో ఒకటి చేస్తామనేవారని, మాధవి మాత్రం ఎన్నికల్లోకి రాకముందే విశ్వబ్రాహ్మణ కులానికి ఎంతో సేవ చేశారని, అప్పట్లోనే ఎటువంటి ప్రతిఫలమూ ఆశించకుండా సేవ చేసిన మాధవిని గెలిపించుకోవాలని కోరారు. టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బిసిలకు గుర్తింపు టిడిపి ద్వారానే సాధ్యమని వివరించారు. ఈ సమావేశంలో గుంటూరు నగర అధ్యక్షులు కడియాల సుబ్బారావు, గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ గట్టి శ్రీనివాసరావు, నాయకులు జంపని నాగేశ్వ రరావు, పదిరి ఈశ్వరాచారి, కలిశెట్టి హనుమంత రావు పాల్గొన్నారు. మంత్రి విడదల రజిని ఏ కులమో చెప్పాలని కూటమి నాయకులు,గుంటూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళి డిమాండ్ చేశారు. ఉదయం ఒక కులం మధ్యాహ్నం ఒక కులం సాయంత్రం ఒక కులం చెప్పుకొనే రజని... ఏ బిసి కులమో చెప్పాలని నిలదీశారు.ఆంధ్ర రాష్ట్ర బీసీ కుల జాబితాలో రజిని కులం పేరు లేదన్నారు.రజక సామాజిక వర్గానికి చెందిన గల్లా మాధవి... నిజమైన బీసీ కులమని స్పష్టం చేశారు. గుంటూరు అమరావతి రోడ్ లో ఏ కన్వెన్షన్ హాల్లో గుంటూరు నగర విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాటిశెట్టి మురళి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు చేసింది గుండు సున్నా అన్నారు.బీసీ నేతలను కలవటానికి...చూడటానికి జగన్మోహన్ రెడ్డి ఇష్టపడడని పేర్కొన్నారు.గుంటూరు 37వ డివిజన్ లక్ష్మీపురంలో కడప సాయి గారి ఆహ్వానం మేరకు బ్రేక్ ఫాస్ట్ కు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గారి సతీమణి డాక్టర్ రత్న శ్రీ గారితో కలిసి హాజరయ్యిన టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి గారు. అనంతరం టీడీపీ నాయకులు యరమాల కిరణ్ రూపొందించిన ప్రత్యేక పాటల సిడిని విడుదల చేసారు. 45 డివిజన్ చైతన్యపురి కాలనీ 01 వ లైన్ లో జరిగిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు.

## ఓటర్ల అవగాహనకు ఏపీ ఎన్నికల నిఘా వెబ్ సైట్ ప్రారంభం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ లో ఓటర్లకు ఎన్నికలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి మరియు సమాచారాన్ని అందించడానికి తోడ్పడే వెబ్ సైట్ ను ఈనెల 5వ తేదీ విజయవాడలో ఎన్నికల నిఘా వేదిక ప్రారంభించింది. కేంద్ర ఎన్నికల కమిషన్, రాష్ట్ర ఎన్నికల అధికారులు, పరిశీలకుల ఫోన్ నెంబర్లు, ఇ మెయిల్, జిల్లా కలెక్టర్ల, జిల్లా ఎస్పీల మరియు నియోజక వర్గాల వారీగా నియమితులైన పరిశీలకుల వివరాలతో వెబ్ సైట్ ను రూపొందించామని ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదులను స్వీకరించడం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన సి విజిల్ ను వినియోగించుకోవాలని కోరారు. స్వేచ్ఛాయుత ఎన్నికలు జరగడానికి ఎన్నికల నిఘా వెబ్ సైట్ తోడ్పడుతుందని తెలిపారు. www.apelectionwatch.comవెబ్ సైట్ లో ఎన్నికలకు సంబంధించిన సంపూర్ణ వివరాలను పొందుపరిచామని స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరగాలని భావించే రాజకీయ పార్టీలకు, పౌర సంస్థలకు ఈ వెబ్ సైట్ ఉపయోగకరంగా ఉంటుందని దీనిని వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల సమస్యలను, సంబంధిత ఎన్నికల అధికారి దృష్టికి తీసుకుని వెళ్లడానికి ఎన్నికల నిఘా వేదిక రూపొందించిన వెబ్ సైట్ తోడ్పడుతుందని వివరించారు.

# ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించటం జరుగుతుందని, అనివార్య పరిస్థితులలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు మే 1 తేది గడువు నాటికి పారం 12 సమర్పించకపోయినా మే 7,8 తేదిలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ లోని మీడియా సెంటరులో కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి , జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే కార్యక్రమం ఆదివారం నుంచి ప్రారంభించటం జరిగిందని, మే 5,6,7,8 తేదిలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులకు వారికి ఇచ్చిన డ్యూటీ ఆర్డర్ లోనే వారు ఎక్కడ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాలని స్పష్టంగా తెలియచేయటం జరిగిందని, ఎన్ఐసీ ద్వారా ఎస్ఎంఎస్ లు పంపటం జరిగిందన్నారు. ప్రిసైడింగ్ అధికారులు (పీఓ), అదనపు ప్రిసైడింగ్ అధికారులకు (ఏపీఓ), మైక్రో అబ్జర్వర్లకు మే 5,6 తేదీలలో వారు శిక్షణ తీసుకుంటున్న కేంద్రాల్లోనే ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి సాయంత్రం 4 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ చేసే సౌకర్యం కల్పించటం జరిగిందన్నారు. సహాయక పోలింగ్ అధికారులు (ఓపీఓ) లకు మే 7వ తేదీన, పోలీస్, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు, ఇతర ఎన్నికల విధులకు నియమించిన వారికి, అత్యవసర సర్వీసు ఉద్యోగులకు మే 8వ తేదిన వారు పనిచేస్తున్న కార్యాలయం పరిధిలోని నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటరులో పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించటం జరుగుతుందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్న తాడికొండ నియోజకవర్గంకు లాం లోని చలపతి ఇంజనీరింగ్ కళాశాల, మంగళగిరి నియోజకవర్గంకు మంగళగిరి ఆత్మకూరు గ్రామంలోని నిర్మల హైస్కూల్ లో, పొన్నూరు నియోజకవర్గంకు పొన్నూరు తహశీల్దారు కార్యాలయం ప్రక్కన ఆర్యవైశ్య కళ్యాణమండపం, తెనాలి నియోజకవర్గంకు తెనాలి తహశీల్దారు కార్యాలయం సమీపంలోని శ్రీ రావి సాంబయ్య మున్సిపల్ బాయ్స్ హైస్కూల్, ప్రత్తిపాడు నియోజకవర్గంకు నల్లపాడులోని లయోల పబ్లిక్ స్కూల్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు గుంటూరు సాంబశివరావుపేటలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల, గుంటూరు తూర్పు నియోజకవర్గంకు గుంటూరు సాంబశివరావుపేటలోని ఏసీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇతర జిల్లాలో ఓట్లు ఉన్న వారు పనిచేస్తున్న కార్యాలయం పరిధిలోని నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటర్ లోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించటం జరిగిందన్నారు. అదే విధంగా ఈ జిల్లాలో ఓటు ఉండి వేరే జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు అక్కడ వారు పనిచేస్తున్న కార్యాలయం పరిధిలోని నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటర్లలోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం ఉంటుందన్నారు. దీని కోసం పోస్టల్ బ్యాలెట్ 12 ఫారాలు ఇచ్చిన వారికి సంబంధిత జిల్లాలోని నియోజకవర్గాల్లోని బ్యాలెట్ పేపర్లును తీసుకురావటం జరిగిందని, అదే విధంగా ఇతర జిల్లాలో 12 ఫారాలు ఇచ్చిన వారికి బ్యాలెట్ పేపర్లును పంపటం జరిగిందన్నారు. జిల్లా నుంచి రాష్ట్రంలోని 26 జిల్లాలకు 5868 పోస్టల్ బ్యాలెట్ లను పంపించటం జరిగిందని, ఇతర జిల్లాల నుంచి 5092 పోస్టల్ బ్యాలెట్ లు తీసుకురావటం జరిగిందన్నారు. ఉద్యోగులు వినతి మేరకు ఎన్నికలు విధులు కేటాయించిన వారికి పోస్టల్ బ్యాలెట్ కు 12 ఫారాలు అందించని ఉద్యోగులకు మే 7,8 తేదీలలో వారికి ఓటు హక్కు ఉన్న నియోజకవర్గంలోని ఫెసిలిటేషన్ సెంటరులో 12 ఫారం అందించి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ ఎన్నికల సంఘం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అదే విధంగా ఈ జిల్లాలో ఓట్లు ఉండి ఇతర జిల్లాలో ఎన్నికల విధులలో ఉండి అక్కడ 12 ఫారం అందించని వారు వారికి ఓటు ఉన్న నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటరుకు వచ్చి అక్కడ 12 ఫారం అందించి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. వేసవి కాలంలో అత్యధిక ఉష్ణోగ్రతలలోను ఎంతో కష్టపడి ఉద్యోగులు ఎన్నికల విధులలో నిమగ్నమై పనిచేస్తున్నారని, ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో మే 5,6,7,8, తేదీలలో నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ సెంటర్లలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవటానికి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించటం జరిగిందన్నారు. వేసవి దృష్ట్యా మంచినీరు, కూలర్లు, షామియానాలు ఏర్పాటు చేయటం జరిగిందని, ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాట్లును పరిశీలించటం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ జరుగుతున్న విధానంను పోటీలో ఉన్న అభ్యర్ధులు పరిశీలించుకోవచ్చుని, ఓటింగ్ కంపార్ట్ మినహా ఫెసిలిటేషన్ సెంటర్ లో పూర్తిగా సీసీటీవీ కెమారాలు ఏర్పాటు చేసి పరిశీలించటం జరుగుతుందన్నారు. పీఓలు, ఏపీఓలకు మే 5,6 తేదీలలో సాయంత్రం 4 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించటం జరుగుతుందని, రెండు గంటల్లోనే పూర్తి అయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఓపీఓలు, ఇతర ఉద్యోగులకు ఉదయం 8.00 గంటల నుంచే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించటం జరుగుతుందని, ప్రతి ఫెసిలిటేషన్ సెంటరులో నియోజకవర్గానికి ఒక గది చొప్పున ఏడు నుంచి ఎనిమిది గదులు ఏర్పాటు చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించటం జరిగిందన్నారు. ఉద్యోగులు అందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. జిల్లాలో 17,91,543 మంది ఓటర్లు ఉన్నారని, నామినేషన్ల చివరి రోజు ఏప్రిల్ 29వ తేదిన ఓటర్ల జాబితాలను ప్రింట్ చేసి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాతీయ, రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్ధులకు ఉచితంగా అందించటం జరిగిందన్నారు. మిగిలిన పోటీలో ఉన్న అభ్యర్ధులు ప్రింటింగ్ ఖర్చు చెల్లించి ఓటర్ల జాబితాను తీసుకోవాలని తెలియచేయటం జరిగిందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి 30 మంది అభ్యర్ధులు పోటీలో ఉన్నారని, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి అత్యధికంగా మంగళగిరి నియోజకవర్గానికి 40 మంది, తరువాత గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి 28 మంది అభ్యర్ధులు పోటీలో ఉన్నారన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి 14 మంది, పొన్నూరు నియోజకవర్గానికి 14 మంది, తెనాలి నియోజకవర్గంకు 13 మంది, ప్రత్తిపాడుకు 13 మంది, తాడికొండకు 10 మంది మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో 132 మంది అభ్యర్ధులు పోటీలో ఉన్నారన్నారు. ఎన్నికల సంఘం పూర్తి వివరాలతో ఓటర్ల స్లిప్ లను సిద్ధం చేసిందని, వీటిని ప్రింట్ చేసి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు పంపిణీ చేయటం జరిగిందని, బీఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్ళి ఓటర్ స్లిప్ లను పంపిణీ చేస్తున్నారని, ఇప్పటివరకు జిల్లాలో సుమారు 9,50,000 ఓటరు స్లిప్ లు పంపిణీ చేయటం జరిగిందని, రెండు రోజుల్లో నూరు శాతం ఓటర్ స్లిప్ ల పంపిణీ పూర్తి చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలో జనవరి నుంచి ఇప్పటి వరకు 3,55,000 ఎపిక్ కార్డులు పంపిణీ చేయటం జరిగిందని, మరో 9,000 ప్రింట్ అయ్యి ట్రాన్సిస్ట్ లో ఉన్నాయని వాటిని పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి, విభిన్న ప్రతిభావంతులకు ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు హెూం ఓటింగ్ సౌకర్యం కల్పించటం జరిగిందన్నారు. జిల్లాలో 85 సంవత్సరాలు వయస్సు దాటిన ఓటర్లు 12,611 మంది, విభిన్న ప్రతిభావంతులు 17,357 మంది ఉండగా హెూం ఓటింగ్ ను 2348 మంది ఎంచుకున్నారన్నారు. వీరిలో మే 3, 4వ తేదీలలో 1922 మంది హెూం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. హెూం ఓటింగ్ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మైక్రో అబ్జర్వర్, సెక్టార్ ఆఫీసర్, పీవో, వీడియోగ్రఫీతో పకడ్బందీగా నిర్వహించటం జరిగిందన్నారు. హెూం ఓటింగ్ కు సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులు జిల్లా ఎన్నికల అధికారికి, పోటీలో ఉన్న అభ్యర్ధులకు, రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలియచేస్తున్నారని, పోలైన ఓట్లను స్ట్రాంగ్ రూంలో అభ్యర్ధుల సమక్షంలో భద్రపరచటం జరుగుతుందన్నారు. జిల్లాలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంకు, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంకు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు పోటీలో అభ్యర్ధులు ఎక్కువుగా ఉండటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి అదనంగా ఈవీఎం బ్యాలెట్ యూనిట్లు పార్లమెంట్ నియోజకవర్గానికి 2239, అసెంబ్లీ నియోజకవర్గాలకు 1020 తీసుకురావటం జరిగిందన్నారు. వీటికి రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫస్ట్ లెవల్ చెకింగ్ నిర్వహించి, సప్లిమెంటరీ మొదటి ర్యాండమైజేషన్ ద్వారా నియోజకవర్గాలకు కేటాయించటం జరిగిందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్ధుల సమక్షంలో ఈవీఎం యూనిట్లకు రెండవ ర్యాండమైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాలకు కేటాయించటం జరిగిందని, ఈవీఎంల కమిషనింగ్ కొనసాగుతుందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబందించి కమిషనింగ్ పూర్తి అయ్యిందని, పార్లమెంట్ నియోజకవర్గంకు సంబంధించిన కమిషనింగ్ రెండురోజుల్లో పూర్తి అవుతుందన్నారు. ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లులో ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందని, ఎండలు దృష్ట్యా ఉద్యోగుల మే 12 వ తేదీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఉదయం ఏడు గంటలకు చేరుకుంటే మధ్యాహ్నం 12.00 గంటల సమయానికి ఈవీఎంలు తీసుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆచార్య నాగర్జున యూనివర్సిటీలో రిసప్షన్ సెంటరు, ఏడు నియోజకర్గాలు, పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలు భద్రపరచటానికి స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ సెంటర్లు ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూంలో సీసీటీవీ లు ఏర్పాటు చేయటం జరిగిందని వాటి లైవ్ స్ట్రీమింగ్ అభ్యర్ధులకు ఇవ్వటం జరుగుతుందన్నారు. జిల్లాలో 372 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను గుర్తించటం జరిగిందని, వీటిలో వెబ్ కాస్టింగ్ తో పాటు ,మైక్రో అబ్జర్వర్ ను నియమించటం జరుగుతుందన్నారు. వీటితో పాటు మొత్తం 1309 పోలింగ్ కేంద్రాలలో 68 శాతం వెబ్ కాస్టింగ్ నిర్వహించటం జరుగుతుందని, పోలింగ్ పూర్తి అయ్యేవరకు లైవ్ స్ట్రీమ్ రిటర్నింగ్ అధికారుల కంట్రోల్ రూం, జిల్లా ఎన్నికల అధికారి కంట్రోల్ రూంతో పాటు సీఈఓ కార్యాలయం కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. సీవిజిల్ ఫిర్యాదులను సక్రమంగా పరిష్కరిస్తున్నామని, అభ్యర్ధులకు సంబంధించిన అనుమతులు హెలికాప్టర్ అనుమతుల నుంచి అవసరమైన అన్ని అనుమతులు 24 గంటల్లోనే అందించటానికి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జిల్లాలో పట్టణ ప్రాంతాలైన గుంటూరు పశ్చిమ, తూర్పు , తెనాలి నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువుగా నమోదైనదని, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని ఓటింగ్ శాతం పెంచాలన్నారు. వేసవి కాలం ఎండలు దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద మంచినీరు, షామియానాలతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించటం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాలలోను మౌలిక సౌకర్యాలు కల్పించటం జరిగిందన్నారు జిల్లా ఎస్పీ తుషార్ డూడీ మట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుంచి ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ టీంల ద్వారా పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని, తనిఖీలను వీడియోగ్రఫీ ద్వారా, బాడీ వేర్ కెమరాల

# బ్రాహ్మణులకు మేలు చేసింది జగనన్నే



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఈ రాష్ట్రంలో బ్రాహ్మణులకు మేలు చేసింది ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. స్థానిక చంద్రమౌళినగర్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం బీజేపీ నుంచి 70 మంది బ్రాహ్మణులు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. 29, 30 డివిజన్ల నుంచి ఈ చేరికలు జరిగాయి. వీరికి పార్టీ కండువాలు కప్పి మంత్రి రజిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్చకత్వాన్ని వారసత్వపు హక్కుగా ఇచ్చిన వ్యక్తి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని తెలిపారు. కోన రఘుపతి, మల్లాది విష్ణులాంటి ఎంతో మంది బ్రాహ్మణులకు మంచి పదవులు ఇచ్చి గౌరవించిన గొప్ప నాయకుడు జగనన్న అని చెప్పారు. చంద్రబాబునాయుడు 2014 నుంచి ఇప్పటి 2024 ఎన్నికల వరకు బ్రాహ్మణకులానికి చెందిన వ్యక్తి ఒక్కరికి కూడా ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. రాజ్యసభ, లోక్ సభ పదవులు కూడా ఇవ్వలేదన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో బ్రాహ్మణులంతా తమ వెంటే ఉన్నారని పేర్కొన్నారు.

**ప్రజలందరి నమ్మకం జగనన్నపైనే**

ఈ రాష్ట్ర ప్రజలంతా నమ్ముతున్నది ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మాత్రమే అని శాసనమండలి విప్ అప్పిరెడ్డి తెలిపారు. జగనన్న అమ్మ ఒడి సాయాన్ని ఇకపై 17వేల రూపాయలు ఇచ్చేలా మేనిఫెస్టో ప్రకటించామని చెప్పారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపునేస్తం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, వైఎస్సార్ సున్నావడ్డీరుణాలు.. ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, వచ్చే ఐదేళ్లు వీటిని అమలు చేసే ప్రణాళికను ప్రకటించి ముందుకు వెళుతున్న ఏకైక ప్రభుత్వం తమదని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరినవారిలో కె.పవన్ కుమార్, రఘునాథ్, శేషాద్రి, లక్ష్మినారాయణాచార్యులు, హరిబాబు, ఎన్.శ్రీమన్నారాయణ, పి.ఆకాష్ తదితరులు ఉన్నారు.

## రాజధానిలో సుచరిత రోడ్ షో



తుళ్లూరు .మేజర్ న్యూస్.. రాజధాని ప్రాంతమైన అమరావతి తుళ్లూరు మండల కేంద్రంలో తాడికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని మేకతోటి సుచరిత రోడ్ షో నిర్వహించారు పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు తరలివచ్చారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి యువకులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ పాలొన్నారు. భారీ స్థాయిలో బాణాసంచా పేల్చారు. రోడ్ షోలో పాల్గొన్న సుచరిత ప్రచార వాహనం పైనుండే అభివాదం చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. అయిన చెరువు నుండి గ్రామం మొత్తం వైసీపీ శ్రేణుల తో కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు మంచి చేసే మనసున్న మనిషి జగన్మోహన్ రెడ్డి అని తప్పకుండా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు ఆలోచించాలని గత పాలకులకు ప్రస్తుత పాలకులకు ఉన్న వ్యత్యాసాన్ని గమనించాలని కోరారు సంక్షేమం అభివృద్ధి వైసీపీ ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని అన్నారు . రాష్ట్రంలో వైసిపి విజయ బావుటా ఎగరవేస్తుందని తెలిపారు ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన తాడికొండ పై విజయం సాధిస్తానని సుచరిత దీమా వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి అధ్యక్షుడు ఆలోకం సురేష్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి బి శివారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి శృంగారపాటి సందీప్, వైసిపి సీనియర్ నేతలు బత్తుల కిషోర్ ,టి రమణ రెడ్డి ,కాకర్ల నాగేశ్వరరావు కోప్పుల శేషగిరి, చుండు వెంకటరెడ్డి, మండలంలోని వివిధ స్థాయి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న జానపద నృత్యం



గుంటూరు (సాంస్కృతికం )మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై రాధా మాధవ రసరంజని 308వ నెలనెలా వెన్నెల కార్యక్రమ సందర్భంగా ఆదివారం ప్రదర్శించిన జానపద నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తొలుత డాక్టర్ బి చంద్రశేఖర్, ఆలయ కమిటీ కార్యదర్శి బి ఉమామహేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాధా మాధవ నాట్య క్షేత్రం విద్యార్థులు అమ్మ తల్లి మీద ఆన, మామ కూతుర, చెంచు నృత్యం, కోయ నృత్యం, సంబరాలు తదితర పాటలకు జానపద నృత్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంస్థ వ్యవస్థాపకులు, నాట్య చారి ఎస్. కే.ఖలీల్ పర్యవేక్షించారు

## వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయమని గుంటూరు వైసిపి పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య స్పష్టం చేశారు. గుంటూరు నగర శివారు 16వ డివిజన్ ఏటుకూరులో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ప్రచార వాహనంపై కిలారి వెంకట రోశయ్య తో పాటు పత్తిపాడు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్, జి డి సి సి బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము గ్రామంలో పర్యటించారు. ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆళ్ళ రవి దేవరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తీన్మార్ డబ్బులు, బాణాసంచా పేలుళ్ల ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామానికి చెందిన మహిళలు యువకులు ర్యాలీలో పాల్గొన్నారు. తొలుత ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళి కృష్ణ కి మద్దతుగా మాదిగ మహాసేన ప్రచారం



గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఆదివారం మాదిగ మహాసేన అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ్ కుమార్ పొన్నూరు నియోజకవర్గం ములుకుదురు గ్రామంలో, బాబు జగజ్జీవన్ రావ్ గారి కాలనీలో మాదిగల తో సమావేశం ఏర్పాటు. చేశారు. స్థానిక మాదిగ మహాసేనకు సంఘీభావం తెలిపారు మాదిగలంతా వైఎస్ఆర్ సీపీకే ఓటు వేయాలని కరపత్రాలను పంచి. పెట్టారు. జగన్మోహన్ రెడ్డి మాదిగ లకు అందించిన సంక్షేమ పథకాలను దీంట్లో ముద్రించారు, ప్రతి మాదిగ పల్లెలో జగన్మోహన్ రెడ్డి మాదిగల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ప్రతి గడప గడపకు తిరిగి ప్రతి మాదిగ కుటుంబానికి కరపత్రం పంచి మరలా జగన్ మోహన్ రెడ్డి ని సీఎం గా గెలిపించుకోవాలని మాదిగ మహాసేన సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో, గుంటూరు జిల్లా మాదిగ మహాసేన కూచిపూడి గోపి,తాడికొండ రత్న బాబు, కూచిపూడి భూషణం, రావుల జగదీష్, నలుకుర్తి సుబ్బా రావు, రావుల పత్తిపాడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిలుక రమేష్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు కొదమలవి నయ్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి దొప్పలపూడి ఎలమంద, తదితరులు పాల్గొన్నారు

## నారా లోకేష్ విజయం తథ్యం : పిల్లి మాణిక్యాలరావు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి దుగ్గిరాల గ్రామంలో భారీ స్పందన లభించింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు హాజరయ్యారు. గ్రామంలో ఇంటింటికి నాయకులు కార్యకర్తలు కలిసి వెళ్లి మంగళగిరి నియోజకవర్గం లోకూటమి బలపరి చిన ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్ గెలుపుకి కృషి చేయాలని కోరారు .జండా చెట్టు వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టెంకా యలు కొట్టారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వాణిజ్యభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు మాజీ ఎంపీపీ . వెనిగళ్ళ , శ్రీకృష్ణ ప్రసాద్ జంపాల సుబ్బారావు, గద్దే వాసు, నాయుడు బాబురావు జున్నుఖాన్ ,చిరంజీవి, హర్ష, ఉ న్నం ఝాన్సీ, కొండపనేని చటర్జీచౌదరి ,వాసిరెడ్డి సుధాకర్ తాడిపోయిన శివశంకర్, వల్లూరు నరసింహారావు దేవరపల్లి చంటి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాణిక్యా లరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి అపూర్వ స్పందన లభించిందని రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుం టున్నారని పిల్లి మాణి క్యాలరావు అన్నారు.. మంగళగిరి నియోజకవర్గం లో భారీ మెజార్టీతో నారా లోకేష్ గెలుపొందడం ఖాయమని పిల్లి మాణిక్యాలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొని ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు

## వైసీపీ ఓటు అడిగే హక్కు కోల్పోయింది : ఈదర వెంకట పూర్ణచంద్



తెనాలి,మేజర్ న్యూస్: రాష్ట్రాన్ని అన్ని రకాలుగా నిర్వీర్యం చేసి ప్రగతిని అడ్డుకొని అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిపిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలను ఓటడిగే హక్కు లేదని వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచందన్నారు ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఓటు హక్కు ఉనియోగించుకొనే సమయంలో వారికి కనీస వసతులు కల్పించకపోవడం దారుణం అన్నారు ఉద్యోగులను పెట్టిన ఇబ్బందులకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని అనుమానంతోనే ఇలాంటి దుశ్చర్య కు పాల్పడ్డారని ఆయన అన్నారు సంక్షేమం పేరుతో ప్రభుత్వ ధనాన్ని దోచుకొని ఎన్నికలలో ధన బలంతో గెలుద్దాం అనుకుంటున్న అధికార పార్టీ నాయకులకు పరాభవం తప్పదన్నారు ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ఇప్పిస్తానని మాట ఇచ్చి ఇచ్చిన మాట తప్పిన వారు యువతకు గంజాయిలకు బానిసలుగా చేసి వారి జీవితాలను నాశనం చేశారన్నారు గంజాయి మొత్తుపదార్థాల మత్తులో వారు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి కేసులలో ఇరుక్కుని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి పెట్రోలు డీజిల్ పై ధరలను పెంచి సంపాదించిన లక్ష యాభై వేల కోట్ల రూపాయలు ఎటు పోయిందని ప్రశ్నించారు ప్రభుత్వం చేసిన 13 లక్షల కోట్ల రూపాయల అప్పు నుండి ఎంత మేర సంక్షేమ పథకాలు వినియోగించారు శ్వేత పత్రం విడుదల చేయాలి అన్నారు ప్రతి ఒక్క ఓటరు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను గమనిస్తున్నారని ఈ నెల 13వ తేదీ జరిగే ఎన్నికలలో అధికార పార్టీకి పరాభవం తప్పదని ఆయన అన్నారు

## ఇదీ వైసిపి బాగోతంటి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పెమ్మసాని, నసీర్ విమర్శ 'నిన్న పర్యటనకు వచ్చారు. పర్యటనకు సహకరించని నాయకులను నోటికొచ్చినట్టు తిట్టారు. ఇవాళ షాపులు తగలబడ్డాయి. ఇది ఎవరి పనో ఇప్పటికైనా అర్థమైందా! బాధితులు అయితే వైసిపి నాయకుల పేర్లే చెబుతున్నారు.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. ఆటోనగర్లో పలువురు టిడిపి ముస్లిం నాయకులకు చెందిన షాపులు ఆదివారం దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో 70 కార్లు, పలు దుకాణాలు పూర్తిగా కాలిపోయాయని బాధితులు ఈ సందర్భంగా వివరించారు. ఘటనను ప్రమాదంగా చిత్రీకరించాలని కొందరు ప్రయత్నించినప్పటికీ, ఉద్దేశపూర్వకంగా జరిగిన పనే అని బాధితులు ఆరోపిస్తున్నారు. కాగా విషయం తెలుసుకున్న డాక్టర్ పెమ్మసాని, నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నసీర్ తో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అర కిలోమీటర్ దూరంలో ఉన్న రెండు షాపులు అగ్ని ప్రమాదంలో ఎలా దగ్ధమవుతాయి? అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. అవి కూడా టిడిపి నాయకులకు చెందిన షాపులు మాత్రమే ప్రమాదానికి గురవుతాయా? అని నిలదీశారు. శనివారం నాడు ఆటోనగర్ కు వచ్చిన నియోజకవర్గం ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ఎన్నికల పర్యటన నిర్వహించారని, అయితే స్థానిక ముస్లింలు ఎవరు వైసీపీ పర్యటనకు సహకరించలేదని తెలుస్తోందన్నారు. ఆ కక్షతోనే మరిసటి రోజున ఈ ప్రమాదం సృష్టించారని, బాధితులు ఆరోపిస్తున్నారని పెమ్మసాని తెలిపారు. జరిగిన ఘటనపై ఇప్పటికే తన వ్యక్తిగతంగా పోలీసులు ఉన్నతాధికారి అయిన ఐ.జి కి ఫిర్యాదు చేశానన్నారు. కారకులు ఎవరైనా సరే టిడిపి ప్రభుత్వం రాగానే కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. మహమ్మద్ నసీర్: మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వ్యక్తులు ఉన్న ఆటోనగర్ ను అగ్గి పాలు చేశారు. టిడిపికి మద్దతు ఇచ్చారన్న కక్షతోనే టిడిపి ముస్లిం నాయకులు షాపులపై కన్నెర్ర చేశారు. స్థానిక ముస్లిం నాయకుల మధ్యన వివాదాలు రేపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరులే ఈ ప్రమాదానికి కారణమని బాధితుల ద్వారా తెలుస్తుంది. ఎస్పీకి పెమ్మసాని ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడమే గాక సమస్య పరిష్కారానికి కూడా కృషి చేస్తాం. మరోసారి ఇలా ఆస్తి నష్టాలు చేయాలని ప్రయత్నిస్తే ప్రయత్నించిన వారికి కూడా ఇలాంటి అగ్నితోనే సమాధానమే చెప్తాం జాగ్రత్త. ఈ పరిశీలన కార్యక్రమంలో టిడిపి నాయకులు నంబూరు సుభాని, మైనార్టీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని, టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, టిడిపి నాయకులు షేక్ షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ వివాదాలను రాజకీయం చేయటం దుర్మార్గం

- నా అల్లుడి మాటల వెనుక పవన్ , చంద్రబాబులు ఉన్నారు
- చేతనైతే రాజకీయంగా ఎదుర్కోండి
- పాత్రికేయుల సమావేశంలో మంత్రి అంబటి

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

సత్తెపల్లిలో నేను గెలుస్తున్నాననే ప్రచారం జరుగుతున్న తరుణంలో కీలకమైన సమయంలో కుటుంబ వివాదాలను రాజకీయం చేస్తున్నతీరు దుర్మార్గమని రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు, నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం ఆయన తన అల్లుడు గౌతమ్ మాట్లాడిన వీడియో సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తుండగా ఆ విషయాన్ని పొన్నూరు రాజకీయ సభలో పవన్ కళ్యాణ్ ప్రస్తావించడం తో అంబటి స్పందించారు. నియోజవర్గ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది పూర్తిగా కుటుంబ విషయమని , నా అల్లుడు మాట్లాడిన అంశంలో నేను స్పందించే వాడిని కాదని అయితే పవన్ కళ్యాణ్ దీన్ని రాజకీయం చేయడంతో మాట్లాడుతున్నానన్నారు . గత మూడున్నర నాలుగు సంవత్సరాలుగా విడాకుల వివాదం కోర్టులో ఉందన్నారు. ఈ అంశములో నేను నా కూతుర్నే సపోర్ట్ చేస్తున్నానన్నారు. తన కాళ్ళ మీద తను నిలబడేలాగా తన చదివిస్తూ ప్రోత్సహిస్తున్నానన్నారు. తండ్రిగా ఇది నా బాధ్యత అన్నారు. గుండబోలు మాట్లాడినట్టు దుర్మార్గుణ్ణి నేను కాదని” నా కూతుర్ని , తన కూతురిని” వదిలేసిన అతనే దుర్మార్గుడన్నారు. గతంలోనూ గౌతమ్.. పవన్ కి ,చంద్రబాబు నాయుడు వెళ్తానని నా కూతుర్ని బెదిరించేవాడు అన్నారు . ఈ సమయంలో నా అల్లుడు, మాటలు వెనక పవన్ కళ్యాణ్ , చంద్రబాబు నాయుడు ఉన్నారని అంబటి ఆరోపించారు. మరో ఐదు,ఆరు రోజుల్లో ఎన్నికలు జరుగుతుండగా ఇలాంటి చౌకబారు ఎత్తుగడులేస్తున్న వారికి తగిన బుద్ధి చెబుతామన్నారు. అయినా కుటుంబ వివాదాలు ఎవరికిలేవు. ? చిరంజీవి , నాగబాబు, పవన్ కళ్యాణ్, కన్నా కుటుంబాల్లో కూడా వివాదాలు లేవా అని ప్రశ్నించారు. నేను ఎలాంటి వాడినో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. విజ్ఞులైన ప్రజలు అర్థం చేసుకోవాలని అంబటి కోరారు. ఈ విషయం బాబుకు, పవన్ కూడా అర్థం కావాలని ఈ సమావేశంలో మాట్లాడుతు న్నానన్నారు .మరొక్కసారి చెబుతున్నానని ఎన్నికల సమయంలో నా దృష్టిని మరల్చాలని మీరు చేస్తున్న ప్రయత్నాలకు బెదిరిపోనన్నారు.



## బాబును నమ్మలేక..
# వైయస్సార్ సీపీ లో చేరిక

- జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రని ప్రజలు ఫిక్స్ అయ్యారు
- పార్టీలో చేరికల కార్యక్రమంలో మంత్రి అంబటి, ఎంపీ అభ్యర్థి అనిల్

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

చంద్రబాబును, వారి కూటమిని నమ్మలేక, ఆ మేనిఫెస్టో పై విశ్వాసం లేక ..,జగనన్న మేనిఫెస్టోకు ఆకర్షితులై వైయస్సార్సీపీలో చేరికలు పెరుగుతున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు, నియోజకవర్గ వైయస్సార్ సిపి అభ్యర్థి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి అనిల్ కుమార్ యాదవులు అన్నారు.ఆదివారం మంత్రి అంబటి ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్త ఎన్నికల ప్రచార పాదయాత్ర లో భాగంగా జరిగిన చేరికల కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ముందుగా 1,2 వార్డుల నుంచి 60 కుటుంబాలు తెదేపా నుంచి వైయస్సార్సీపీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి నాయకులు సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలియజేశారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ వరికల్లు కోటేశ్వరావు, స్థానిక నాయకులు నిజాంపట్నం అమరేంద్ర ల ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల్లో అంబటి మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ అన్నే రానున్నారని, ప్రజలు ఎప్పుడో ఫిక్స్ అయ్యారన్నారు. కూటమిగా వచ్చినా కట్టకట్టకు వచ్చినా జగనన్నను ఎవరూ ఆపలేరన్నారు. నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మా ట్లాడుతూ ఓటమి భయంతోనే కూటమిగా వస్తున్నారని, అబద్దపు వాగ్దానాలతోనైనా సరే అధికారం చేపట్టాలని కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. కూటమి కుతంత్రాలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని హితవుపలికారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికలు మన భవి ష్యత్తును నిర్దేశించేవన్నారు. పేదల పక్షాన అండగా నిలబడిన జగ నన్న కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, మున్సిపల్ నాయకులు, కౌన్సి లర్లు, ప్రజాప్రతినిధులు, వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు

# బెల్లంకొండ మండలంలో వైసీపీ జోరు.. టీడీపీ బేజారు





పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ఎన్నికల వేళ బెల్లంకొండ మండలంలో వైఎస్సార్సీపీ కదనోత్సాహంతో ఉరకలేస్తుంటే.. టీడీపీ మాత్రం ఉసూరుమంటూ డీలాపడి పోతోంది. ఇటీవలి కాలంలో నియోజకవర్గంలోని ఒక్కో మండలంలో టీడీపీ బలహీనమవుతుండగా.. వైసీపీ మాత్రం చేరికలతో మరింత బలపడుతోంది. బెల్లంకొండ మండలంలోని వివిధ గ్రామాల్లో.. అన్ని రకాల సామాజిక వర్గాల నుంచి సుమారు 60 కుటుంబాలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మన్నె సుల్తాన్ పాలెంలో 15 కుటుంబాలు, వన్నాయ పాలెంలో 15 కుటుంబాలు, నందిరాజుపాలెంలో 20 కుటుంబాలు, వెంకటాయపాలెంలో మరో 20 కుటుంబాల వారు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. ఇప్పటికే గ్రాఫ్ పడిపోయి.. డీలా పడిపోతున్న టీడీపీకి.. ఈ చేరికలు మరింత నైరాశ్యంలోకి నెట్టేస్తున్నాయి. ఎన్ని ప్రయత్నాలు చేసినా.. ప్రజలు వైఎస్సార్సీపీ వైపు మొగ్గుతుండడంతో.. ఏం చేయాలో తెలియక టీడీపీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. యుద్ధానికి ముందే కాడి వదిలేస్తున్నారు. దీంతో ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని.. ఇంకా అంతా మెజారిటీపైనే అంచనాలు అని మాట్లాడుకుంటున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే.. సుమారు 30 నుంచి 40 వేల వరకు మెజారిటీ రావొచ్చని.. టీడీపీ నేతలే చెప్పుకుంటున్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగకు ఏర్పాట్లు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును కల్పించడానికి ఏర్పాట్లు బాగానే ఉన్నాయని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు నియోజకవర్గ కేంద్రమైన పెద కూరపాడు లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వేసేందుకు ఏర్పాట్లను ఆదివారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కేటాయించిన ఉద్యోగులు వారికి కేటాయించిన రోజే కాకుండా ఈనెల 8వ తేదీలోపు ఓట్లను వినియోగించుకోవచ్చని ఆయన వివరించారు. పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పెదకూరపాడు నియోజకవర్గానికి 63 00909696 ఫోన్ నెంబర్లు సంప్రదించవచ్చని వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల ఎన్నికల నేపథ్యంలో పార్టీల నేతలు కూడా ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలన్నారు. ఎన్నికల నియమ అందరూ పాటించాలన్నారు

# నాయీ బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీ వైపు: మద్దిరాల గంగాధర్



పెదకూరపాడు, మేజర్ న్యూస్

పెద్దకూరపాడు మండలం చిన్నమక్కెన గ్రామాలలో టీడీపీని గెలిపించుకుందాం.. నాయీ బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగు నింపుదామని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. బీసీ డిక్లరేషన్, నాయీ బ్రాహ్మణుల హామీలతో కూడిన కరపత్రాన్ని మద్దిరాల గంగాధర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో అన్ని సెలూన్ షాపులకి నాయి బ్రాహ్మణ కుటుంబాలకి కరపత్రాలను అందించడం చేయాలని ఆయన అన్నారు. నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేసింది. అని ఆయన అన్నారు .నరసరావుపేట పార్లమెంటు తెలుగుదేశ పార్టీ అభ్యర్థి శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు ని మరియు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ భాష్యం ప్రవీణ్ ని నాయి బ్రాహ్మణలు అందరూ అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఫెడరేషన్ల ద్వారా స్వయం ఉపాధికి గ్రూపు రుణాలు, కార్పొరేషన్లతో రుణాలిచ్చింది. ఆదరణ పథకంలో భాగంగా సెలూన్ల ఏర్పాటుకు పరికరాలిచ్చింది. బ్యుటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి, బ్యూటీ పార్లర్ల ఏర్పాటుకు తోడ్పాటు అందించింది. అని ఆయన అన్నారు. కావున ప్రతి ఒక్క నాయీ బ్రాహ్మణ సోదరుడు కూడా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడానికి శ్రమించాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి, మన బడుగు బలహీన వర్గాలకు బ్రతుకు సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం హయాంలో నాయి బ్రాహ్మణులపై . దాడులు, దౌర్జన్యాలు తప్ప ఒరిగిందేమీ లేదు అని ఆయన అన్నారు. జనాభా దమాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు, కార్పొరేట్ సంస్థల స్థాయిలో సెలూన్ల ఏర్పాటు, ఉచిత విద్యుత్, దేవాలయాల్లో పని చేసే వాయిద్య కారులు, వృత్తిదారులకు ఉద్యోగ భద్రత, తలనీలాల వేలం పాటలో అవకాశాలు, అన్ని జిల్లా కేంద్రాల్లో బ్యుటీషియన్ కోర్సు, సంగీత కాలేజీల ఏర్పాటు, దేవాలయాల్లో సంప్రదాయ మంగళ వాయిద్యకారుల నియామకం, పోలీస్ బార్బర్, హాస్పిటల్ బార్బర్ నియామకం కోసం ఇచ్చిన జీవో నెం.26 అమలు, పంచాయతీ, మున్సిపల్ కాంప్లెక్సుల్లో షాపులు కేటాయింపు వంటి హామీలను జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆమోదించారు. వాటిని తు.చ తప్పకుండా అమలు చేసి తీరుతాం. ప్రతి బీసీకి తోడుగా నిలిచి వారిని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి హనుమంతరావు చెరుకూరి నాగార్జున ఆంజనేయులు గుంటుపల్లి రాముడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు వెలగా ఆయేశ్వరరావు వెదులపల్లి రామాంజి వెంకయ్య తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ ప్రభంజనం... కూటమిభూస్థాపితం







సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్:
రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం దెబ్బకు కూటమి భూస్థాపితం అవ్వటం ఖాయమని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం పట్టణ వ్యాప్త ఎన్నికల ప్రచార పాదయాత్ర ను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ వార్డులోని రామాలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక వార్డు కౌన్సిలర్ వరికల్లు కోటేశ్వరావు అంబటి దంపతులను గజమాలతో సత్కరించారు. హారతి ఇచ్చి పాదయాత్ర ప్రారంభానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన అందించిన ఈ 58 నెలలో గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతి ఇంటికి పారదర్శకంగా సంక్షేమం అందించామన్నారు. చంద్రబాబు నాయుడు కూటమిచ్చేస్తున్న కుట్ర పూరిత ప్రచారాలకు మీ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. జగనన్న చేసిన సుపరిపాలన కొనసాగించాలంటే ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజక వర్గంలోనూ ఈ ప్రభుత్వ హయాములో రాజకీయ వేధింపులు లేని పరిపాలన అందించానన్నారు. ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించానని గుర్తు చేశారు. ఈ ఎన్నికలు నా పరిపాలనకు రెఫరెండం గా భావిస్తున్నానన్నారు. పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్, రాజుపాలెం మండలాల కన్వీనర్లు సహారా మౌలాలి ,రాయపాటి పురుషోత్తమరావు, వేపూరి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

# పెదకూరపాడులో బారులు తీరిన ఓటర్లు





పెదకూరపాడు, మేజర్‌న్యూస్
నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగింది. పెదకూరపాడు నియోజకవర్గానికి సంబంధించి 1167 మంది పోస్టల్ బ్యాలెట్ వాటర్ లో ఉండగా సుమారు 964మంది ఓటు హక్కును మొదటి రోజు వినియోగించుకున్నారు. తొలుత రెండు పోలింగ్ బూతులు ఓటింగ్ జరుగుతుండడంతో ఓటింగ్ ప్రక్రియ లేట్ అయింది. మధ్యాహ్నం నుండి మూడో పోలింగ్ బూత్ కూడా ఏర్పాటు చేయడంతో ఓటింగ్ స్పీడ్ అందుకుంది. అసలే వేసవికాలం కావడంతో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు కూర్చునేందుకు పూర్తిస్థాయిలో కుర్చీలు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఎన్నికల సిబ్బంది సుమారు పదకొండున్నర గంటల సమయంలో కుర్చీలను తెప్పించి వేయించారు. సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి సుమారు వందమందికి పైగా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు పోలింగ్ బూతులు ముందే ఉన్నారు వారందరు ఓటు హక్కు వినియోగించు ఉన్నారు. జిల్లా ప్రస్తుత హై స్కూల్ ముందు వైసిపి టిడిపికి చెందిన పార్టీ శ్రేణులు వేసి ఉండడంతో ఒక దశలో చిన్న పార్టీ ఘర్షలకు దిగారు. పోలీసులు అప్రమత్తమై అక్కడి నుండి 100 మీటర్లు దూరంగా ఉండేలా హెచ్చరికలు జారీ చేశారు దీంతో ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి.

## పిడుగుపాటుకు ఇరువురికి గాయాలు, మేకలు, గేదెలు మృతి






దుర్గి, మేజర్‌న్యూస్
ఆదివారం మధ్యాహ్నం పిడుగుపాటుకు గురై ఇద్దరు వ్యక్తులు గాయపడగా 50 మేకలు మృతి చెందాయి. దుర్గి మండలంలోని కాకిరాల గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాకిరాల గ్రామానికి చెందిన రాముడు, కొంగ లక్ష్మీనారా యణ, బూతూరి లక్ష్మయ్య అనే ముగ్గురు వ్యక్తులు మేకలు మేపుకునేందుకు అటవీ ప్రాంతానికి వెళ్లారు. ఆదివారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన జల్లులతోపాటు పిడుగు పడటంతో లక్ష్మీనారాయణ లక్ష్మయ్య అనే ఇద్దరు వ్యక్తులు గాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వారిని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని నరసరావుపేటకు రిఫర్ చేశారు.

# ప్రత్యేక ప్రార్ధనలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

రెంటచింతల, మేజర్‌న్యూస్
ఎస్సీ సోదరులకు అండగా ఉంటానని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చికి చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చర్చి డెలికేట్లు డేగల సంసోన్, సామేలు ఇద్దరూ తనను కలిసి 1903 సం. నిర్మించిన చర్చి అభివృద్ధికి సహకరించాలని కోరారన్నారు. వెంటనే తన సొంత నిధులు రూ. 25 లక్షల వ్యయంతో చెప్పిన సమయానికి చర్చి అభివృద్ధి పనులను పూర్తిచేసి వారికి కానుకగా ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను ఎల్లవేళల మన ఎస్సీ సోదరులకు తోడుగా ఉంటా మన్నారు. సీఎం జగన్ ఎస్సీ సమాజిక వర్గానికి అన్నిరం గాలలో తగిన ప్రాధాన్యతను ఇచ్చిన విషయాన్ని ఈ సంద ర్భంగా ఆయన గుర్తు చేశారు. మే 13 న జరిగే ఎన్నిక లలో ఫ్యాన్గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా నన్ను. ఎంపీగా మన సోదరులడు పి. అనీల్ కుమార్ యాదవ్ను గెలిపించాలని కోరారు. ముందుగా చర్చిలో పాస్టర్ కటి కల ఏసుదానంతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ డేగల మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల సత్య వెంకట రామిరెడ్డి(రాంబాబు), జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమ,



జిల్లా బీసీసెల్ ఉపాధ్యక్షులు పూజల రామయ్య, డీసీ ఎంఎస్ మాజీ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఏరువ శార్రెడ్డి, పార్టీ నాయకులు పేర్ల ముత్తయ్య. గుజ్జల సైదారెడ్డి, డేగల సంసోన్, డేగల సామేల్ తదితరులున్నారు.








## జగనన్న జెండా ఎగరేద్దాం...

# నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిద్దాం

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

రాబోయే ఎన్నికల్లో జగనన్న జెండా ఎగరేద్దామని ఎమ్మెల్యే నంబూరు శం కరరావు అన్నారు. క్రోసూరు మండలం ఆవులవారిపాలెంలో ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. గ్రామస్తులు బాణాసంచా కాలుస్తూ.. పూలతో ఘన స్వాగతం పలికారు. పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేశానన్నారు. గత 30 ఏళ్లలో ఎవరూ చేయలేని అభివృద్ధి తాను చేసి చూపించానన్నారు. ఐదేళ్లలో కలలో కూడా ఊహించని అభివృద్ధి చేసి చూపించామన్నారు. అభివృద్ధి జరగలేదంటున్న ప్రతిపక్షాలు 2014 – 19 మధ్యలో ఏం చేశాయో చెప్పగలవా అని ప్రశ్నించారు. 2019 నుంచి ఇప్పటివరకు తాము ఏం చేశామో చెప్పే ధైర్యం తమకుందన్నారు. ఆ ధైర్యంతోనే ప్రతి ఇంటికి వెళ్లి ధైర్యంగా ఓటు అడగగలుగుతున్నామన్నారు. ముఖ్యమంత్రి పేదల కోసం 125 సార్లు బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రజలు కూడా కేవలం రెండుసార్లు బటన్ నొక్కి రుణం తీర్చుకునే సమయం వచ్చిందన్నారు. ఒక ఓటు తనకు, మరో ఓటు ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ కి వేస్తే.. ఆ ఓట్లు జగనన్నకు వేసినట్టేనన్నారు.

## ఈఓ భాధ్యతలు తీసుకొనేలాగ చర్యలు ఎక్కడ



వినుకొండ, మేజర్‌న్యూస్


వినుకొండ శ్రీనివాస్ నగర్ నందు గల అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంకి ఈఓ నియామకం జరిగి నెలలు గడుస్తున్న బాధ్యతలు స్వీకరిం చలేదని ప్రధాన అర్చకులు వేదాంతం లక్ష్మీనరసింహ చార్యు లుపత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆఫీస్ ఆఫ్ ద కమిషనర్ 1-2-2024 దేవాలయానికి EO ని నియమించడం జరిగిందని అన్నారు. ఐనా గత మూడు నెలలుగా ఈవో బాధ్యతలుఆయన చేపట్టలేదని,ఇది గమనిం చి గుడి పూజారి ఎన్నో సార్లు పై అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేదని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత ఎండోమెంట్ అధికారులు తక్షణమే ఈవోను తన డ్యూటీని నిర్వహించుకొనల చర్యలు చేపట్టాలని కోరారు.

## సంక్షేమ పథకాల సారథి జగన్మోహన్ రెడ్డి



నూజండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని నూజండ్ల గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి గడపకు వెళుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా బొల్లా బ్రహ్మనాయుడు చేసిన అభివృద్ధి ని ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమాన్ని వివరిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న బ్రహ్మనాయుదుని గెలిపించాలని, మే 13 తేదిన జరగబోయే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అభివృద్ధి ని సహరించాలని కోరుతూ, ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అయిన బొల్లా స్వప్న, మణికుమారి, శ్రీ తనయా వారితో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## తండ్రి కోసం తనయుడు ప్రచారం



వినుకొండ, మేజర్‌న్యూస్

సార్వత్రిక ఎన్నికల్లో తండ్రి జీవి ఆంజనేయులు గెలుపు కోసం తనయుడు హరీష్ బాబు వినుకొండ పట్టణంలో విస్తృతస్థాయి లో ఆదివారం ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా పట్టణంలోని 10వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మా నాన్నగారైన ఎన్డీఏ అభ్యర్థి జీవి ఆంజనేయులు,ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు కి ఇరువురికి రెండు ఓట్లను వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రార్థించారు.ఆయన వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# టీడీపీ గెలిపే మాదిగల గెలుపు



వినుకొండ, మేజర్‌న్యూస్

దళితులను ఓట్లు అడిగే హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదని రుద్ర పోగు సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షు లు రుద్రపోగు సురేష్ మాదిగ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావే సానికి సురేష్ హాజరు అయ్యారు.ఈ సందర్భం గా మా ట్లాడుతూ మే 13న జరిగే అసెంబ్లీ, లోక్ సభ, ఎన్నికల్లో టిడిపి గెలుపే మాదిగల గెలుపుగా ప్రతి మాదిగ బిడ్డ సైకిల్ గుర్తుపై ఓటు వేసి జీవి ఆంజనే యులుని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు.30 ఏళ్లగా ఏ ప్రధాని మాదిగల గురించి ఆలోచించలేదని,ఒక నరేంద్ర మోడీ హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో మాదిగల ఉపకులాల సభలో మాట్లాడుతూ మాదిగలకు నేను అండగా ఉంటా, రాజకీయ పార్టీలు మాదిగలు చేసే అన్యాయాన్ని సరిది ద్దుతానని,ఏబిసిడి వర్గీకరణకు కట్టుబడి ఉన్నారని తెలి పారు.సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు ఎస్సీ వర్గీకరణ బిల్లు వేగవంతంగా ముందుకు వెళ్లేందుకు సహక రించారని తెలిపారు.నరేంద్ర మోడీ ముందుకు వచ్చిన విధంగానే, నారా చంద్రబాబు నాయుడు ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ నెరవేర్చుట కోసం ముందుకు వచ్చారని తెలిపారు.వర్గీకరణకు సహకరిస్తున్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేందుకు రాష్ట్రంలోని మాదిగలందరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. మాదిగల ఓట్లు అడిగే నైతిక హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదని,నియోజకవర్గంలో ఆత్మగౌరంతో ఉన్న దళితులం దరూ ఐక్యంగా వైసీపీని ఓడించాలని కోరారు.ఎస్సీ రిజర్వేషన్ విషయంలో జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేయలేదంటే మాదిగల పట్ల జగన్మోహన్ రెడ్డి ఎంత వ్యతిరేకంగా ఉన్నారో అర్థమవుతుంది అన్నారు.సామాజిక న్యాయ సాధికారత బస్సు యాత్రలు చేశారే తప్ప మాదిగ కార్పొరేషన్కి ఒక్క రూపాయి అయినా ఆర్థిక సహాయాన్ని అందించారా అని ప్రశ్నించారు.రెడ్ల సామాజిక వర్గానికి జగన్ రెడ్డి పెద్దపీట వేశారు తప్ప దళితులను పట్టించుకు న్న దాఖలాలు లేవని,మాదిగల పట్ల రాజకీయ వివక్షత చూబుతున్నారని విమర్శించారు.2024 ఎన్నికల్లో ఎస్సీ రిజర్వ్ స్థానాలు 29 ఉండగా 19 స్థానాలు మాలల కు 10 స్థానాలు మాత్రమే మాదిగల పిచ్చి వైసిపి వివ క్షత చూపిందన్నారు.చంద్రబాబు నాయుడు కూటమి రిజ ర్వుడికి స్థానాలు పోగా 17 స్థానాల్లో మాదిగలకు కేటా యించి పెద్దపేట వేశారని గుర్తు చేశారు.మాదిగల ఉన్న తికి పాటుపడుతున్న టిడిపిని మనమంతా గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగ కల్పించిన హక్కుల ద్వారా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో దళితవాడలను టిడిపి ప్రభుత్వం అభివృద్ధి చేసిందని అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కతో పట్టించి దళితులకు అన్యాయం చేసిన ద్రోహి జగన్మోహన్ రెడ్డిని అటువంటి ద్రోహిని దళిత బిడ్డలు చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపుని చ్చారు. వైసిపి ప్రభుత్వం లో దళితులపై దాడులు దుర్మా ర్గాలు పెరిగాయని,ప్రశ్నించినందుకు శిలువ,ప్రశ్నిం చినందుకు శిరోముందనం చేయించారని,దళితుల పట్ల వివక్షత చూపి దుర్మార్గాలకు పాల్పడ్డ జగన్ మోహన్ రెడ్డి కోసం దళితు లు ఐక్యంగా 13వ తారీకు జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూట మి అభ్యర్థులను గెలిపించి జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వాన్ని ఇంటికి సాగరంపాలని వారు పిలుపుని చ్చారు. సమా వేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

## బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం

### జూలకంటి బ్రహ్మారెడ్డి



మాచర్ల మేజర్‌న్యూస్‌ఃబీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందిస్తామని ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం వెల్దుర్తి మండల కేంద్రంలోని బ్రహ్మారెడ్డి నివాసంలో దుర్గి మండల పరిధిలోని అడిగొప్పల గ్రామానికి చెందిన 50 బీసీ కుటుంబాల వారు కారంపూడి మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన 20 బీసీ కుటుంబాల వారు బ్రహ్మారెడ్డి సమక్షంలో వైసిపిని వీడి టిడిపి కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని అన్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవుల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని వివరించారు. 5000 కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు.

## జగన్ పర్యటనను జయప్రదం చేయండిఃఎమ్మెల్యే పిఆర్కె



మాచర్ల మేజర్‌న్యూస్‌ః సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 13న జరిగే ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు మాచర్లకు రానున్నారని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్నం లోని శ్రీనివాస్ మహల్ సెంటర్లో మధ్యాహ్నం 12 గంటలకు జగన్ రోడ్ షో నిర్వహించి ప్రసంగించనున్నట్లు ఎమ్మెల్యే మాచర్ల నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు అభిమానులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## కారంపూడిలో పింఛన్ కోసం వెళ్లి వడదెబ్బ తగిలి వృద్ధురాలు మౌలాబి మృతి

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం



కారంపూడి మేజర్‌న్యూస్‌: పింఛన్ కోసం వెళ్లి వడదెబ్బకు గురై ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన కారంపూడిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతురాలి కుమార్తె జాన్ బీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కారంపూడి అంత్రలసాహెబ్ బజారు సమీపంలో గల ముస్లిం బజారులో షేక్. మౌలాబి (80) నివాసం ఉంటుంది. ఆమెకు ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ మంజూరు చేసింది వయస్సు భారం కావడంతో వేలి ముద్రలు పడకపోవడంతో ఏప్రిల్ నెలకు సంబంధించి పింఛన్ డబ్బులు ప్రభుత్వం బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగింది. మౌలాబీ వేలి ముద్రల సమస్య వలన ఆమె పింఛన్ డబ్బులు బ్యాంకులో జమ కాలేదు. ఈ నెల రెండవ తేదీన ఇలాంటి సమస్యలు ఉన్నవారికి పింఛన్ లను అధికారులే సచివాలయలలో అందజేశారు.

ఈ నెల రెండవ తేదీ మౌలాబి పింఛన్ డబ్బుల కోసం సచివాలయానికి వెళ్లి పింఛన్ తీసుకొని ఇంటికి వచ్చింది ఇంటికి వచ్చిన కొద్దిసేపటికి అస్వస్థతకు గురైందని కుమార్తె జాన్ బి తెలిపారు. అస్వస్థతకు గురైన మౌలాబీని కుటుంబసభ్యులు వినుకొండ రోడ్డు నందు ఒక ఆర్ ఎంపి వైద్యుని వద్ద చికిత్స చేయించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుండి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని వడదెబ్బ కారణంతోనే తమ తల్లి మరణించిందని జాన్ బి అన్నారు. శనివారం ఉదయం మౌలాబి మృతి చెందింది. ఆదివారం కుటుంబసభ్యులు మౌలాబికి దహన సంస్కారాలు నిర్వహించారు.

విషయం తెలుసుకున్న ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కాసిన్య నాయక్ మృతురాలి ఇంటికి వెళ్లి మృతురాలి కుమార్తె వద్ద వివరాలు సేకరించినట్లు సమాచారం.

# రాష్ట్ర భవిష్యత్తు ప్రజల చేతిలోనే: జీవీ ఆంజనేయులు





వినుకొండ మేజర్‌న్యూస్‌: రాష్ట్ర భవిష్యత్తు ప్రజల చేతిలోనే ఈనెల 13వ తేదీన తేల్చుకోవాల్సి ఉంటుందని పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు ఎండ్లూరి వీరయ్య అన్నారు. బీజేపీ–టీడీపీ–జనసేన కూటమి తరుపున వినుకొండ అసెంబ్లీ అభ్యర్థిగా జీవీ ఆంజనేయులు, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు విజయాన్ని కాంక్షిస్తూ వినుకొండ రూరల్ మండలంలోని నాగులవరం, పిట్టంబండ గ్రామాల్లో బిజెపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా ఎండ్లూరి వీరయ్య మాట్లాడుతూ జరుగనున్న సార్వత్రిక"ఎన్నికలలో టిడిపి పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు తెలియజేశారు. టిడిపి పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు సూపర్ సిక్స్ పథకాలు అభివృద్ధికార్యక్రమాల కరపత్రాలను ఇంటింట పంపిణీ చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి పార్టీతోనే అభివృద్ధి చెందుతుందని అందువలన ప్రతి ఒక్కరు టిడిపి పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు కోరారు. ఈ కార్యక్రమంలో జీవి ఆంజనేయులు గోనుగుంట్ల హరీష్ బాబు జిల్లా కార్యవర్గ సభ్యుడు గట్టుపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యుడు యాదాల అనీల్‌కుమార్, నూజండ్ల మండల అధ్యక్షుడు పగడాల లక్ష్మీనారాయణ, ఈపూరు మండలాధ్యక్షుడు వేమా ఏడుకొండలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్ కోరుకునే వారందరి ఓటు కూటమికే: గోనుగుంట్ల హరీష్





వినుకొండ మేజర్‌న్యూస్‌:రాష్ట్రంలో పిల్లల భవిష్యత్ కోరుకునే వారందరి ఓటు ఈ ఎన్నికల్లో కూటమికే అన్నారు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు కుమారుడు హరీష్. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు ఆకాంక్షలతో ఉద్యోగాలు వస్తాయని పిల్లల్ని చదివిస్తుంటే గడిచిన మూడేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వని జగన్ ప్రభుత్వాన్ని ఏమనాలి? మళ్లీ వాళ్లకు ఓటెందుకు వేయాలని ప్రశ్నించారు హరీష్. ఆదివారం వినుకొండ 10వ వార్డు ఏబీఎం కాంపౌండ్‌లో కూటమి అభ్యర్థి, తన తండ్రి జీవీ ఆంజనేయులుకు మద్దతుగా హరీష్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి ప్రచార చిత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన

### 10వ వార్డులో జీవీకి మద్దతుగా హరీష్ ఇంటింటా ప్రచారం

వినుకొండ 10వ వార్డు బూత్ నంబర్లు 190, 191 పరిధిలో నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా మహిళలు ఎక్కువగా పాల్గొనడం పట్ల చాలా ఆనందంగా ఉందని తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో 4 పథకాలు మహిళలకు సంబంధించినవే ఉన్నాయని, అందుకే ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని, తెలుగుదేశం పార్టీ రావాలని కసిగా పనిచేస్తున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం అందరూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. గత ఎన్నికల్లో అలివిగాని హామీలిచ్చిన బొల్లా ఈ అయిదేళ్లలో అవినీతి చేయడం తప్ప వాటిని నెర వేర్చే పనికి మాత్రం పూనుకోలేదన్నారు హరీష్. తంగిరాల డ్యామ్ నిర్మాణం, ఇంజినీరింగ్ కళాశాల తీసుకొస్తానని హామీ ఇచ్చి తీసుకురాలేదన్నారు. హామీల అమల్లో ఎమ్మెల్యే బొల్లా వైఫల్యాలే ఇప్పుడు జీవీ ఆంజనేయులు గెలుపుబాటలుగా మారాయన్నారు.

ఈసారి అవకాశం ఇస్తే జీవీ వినుకొండ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారని స్పష్టం చేశారు. వరికపూడిశెల పూర్తి చేస్తామని యువగళం పాదయాత్రలో శిలాఫలకం వేసి మరీ లోకేశ్ కూడా హామీ ఇచ్చారని గుర్తు చేశారు హరీష్. తాగు, సాగునీటి కష్టాలను తీర్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తారని తెలిపారు.

# తెదేపా కండువా కప్పుకున్న వైసీపీ పార్టీకి చెందిన అనిమి

### జగన్కు గుణపాఠం చెప్పేందుకు జనం సిద్ధం.. కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డి



రెంటచింతల మేజర్‌న్యూస్‌: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనపై విసిగి పోయిన ప్రజలు ఆయనకు ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా వున్నారని మాచర్ల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మంచికల్లు, రెంటచింతల, కంభం పాడు గ్రామాలకు చెందిన 13 కుటుంబాల వారికి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కూటమి విజయంతోనే ప్రజాసంక్షేమం సాధ్యమవుతుందని ప్రతి ఒక్క ఓటర్లు నమ్ముతున్నారని పేర్కొంటూ వెబ్కాస్టింగ్ ఏర్పాటు చేయడం వలన రిగ్గింగ్, దౌర్జన్యం పూర్తిగా అణచివేయబడుతుందన్నారు.ఓటర్లు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు వేసుకోవచ్చని పేర్కొన్నారు.పార్టీలో చేరిన వారిలో ఎనిగండ్ల హనిమి,శీలం శ్రీకాంత్,పాత నరేంద్ర, నరసింహారావు తోపాటు తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నేతలు గోగుల వెంకట్రామిరెడ్డి, పుల్లారెడ్డి, శీలంనేని రమేష్, నెవలి రామిరెడ్డి, లింగారెడ్డి, గోగుల లక్ష్మారెడ్డి, సైదారెడ్డి, నరసింహారెడ్డి, పున్నారెడ్డి ఎనిగండ్ల వెంకటేశ్వర్లు, చట్టా సుబ్బారావు మద్దిగప్పు పిచ్చి రెడ్డి, అమిద్, తిప్పబత్తుల శ్రీనివాసరావు తదితరులున్నారు.

# జగనన్న మేనిఫెస్టో పైనే ప్రజల్లో విశ్వాసం:కాసు మహేష్ రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్

-టిడిపీది మోసపూరిత మేనిఫెస్టో సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి
-ప్రతి కుటుంబ ఆర్థిక అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
-చంద్రబాబును ప్రజలు విశ్వసించారు
- వర్షాన్ని సైత్తం లెక్కచేయకుండా విస్తృత ప్రచారం





గురజాల, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా 120 కోట్ల జనాభా సంక్షేమానికి పది లక్షల కోట్లు ఖర్చు చేస్తామని బిజెపి పెద్దల హామీ ఇస్తే, కేవలం 5 కోట్ల జనాభా ఉన్న ఏపీలో ఆరు లక్షల కోట్లు వెచ్చిస్తానంటూ చంద్రబాబు ఇచ్చిన హామీ పూర్తి మోసపూరితమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గురజాల నియోజకవర్గ అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి అన్నారు. ఆదివారం గురజాల మండలంలోని పులిపాడు, గంగవరం గ్రామాలలో గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ప్రచారం నిర్వహించారు. వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ), ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, గుంటూరు రైల్వే బోర్డ్ మెంబర్ కోమ్మినేని రవిశంకర్ ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి అందిన సంక్షేమం వివరిస్తూ, మళ్ళీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేయబోతుందో తెలియజేసి కరపత్రాన్ని అందచేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విస్తృతంగా ప్రచారం చేశారు. మొదటగా పులిపాడు గ్రామంలో మహిళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. యువత ఏర్పాటు చేసిన స్వాగత గజమాలతో ప్రచారం మొదలు పెట్టారు. పులిపాడులోని ప్రతి వీధిలో అడుగడుగునా ఘనంగా స్వాగతం పలికారు. కాసు, అనిల్ కోసం గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా వేచివున్న ప్రజలకు అభివాదం చేస్తూ ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గురజాల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ గారిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రచారంలో "ఫ్యాన్ గుర్తుపై" ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ప్రజలందరిని కోరడం జరిగింది. ప్రచార సభలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం మేనిఫెస్టో కూటమినేతలకు కూడా నచ్చడం లేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పైనే ప్రజలు విశ్వాసంతో ఉన్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమాన్ని రెట్టింపు చేస్తూ నూతన మేనిఫెస్టో విడుదల చేశారని వివరించారు. రాబోయే ఐదేళ్ల కాలంలో గురజాల నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలు చూసి ఎన్నికలలో ఓటు వేయాలని, జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలకు వివరించారు. ఇచ్చిన ప్రతి ప్రతి హామీని నెరవేర్చి మీ ముందుకు వచ్చాం...2019లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి వదలకుండా అర్హతే కొలంమానంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశాం... మళ్లీ 2024 ఎన్నికల సందర్భంగా నెరవేర్చ కలిగే హామీలే ఇవ్వడం జరిగిందని ఎన్నికలలో గెలిచేందుకు అబద్ధపు హామీలు ఇవ్వకుండా.....చేయగలిగినవి మాత్రమే చెప్పి ధైర్యంగా ఓట్లు అడుగుతున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరూ అండగా ఉండి ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాలు కాలంలో గురజాల నియోజకవర్గాన్ని 3500 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన నన్ను , నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ని అఖండ మెజార్టీతో గెలిపించి.. జగనన్న ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టే చంద్రబాబు నాయుడుకి ఓటుతే బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళిధర్ రెడ్డి, మండల కన్వీనర్ సిద్ధాదాపు గాంధీ, కుక్కమూడి అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి గెలిస్తేనే పిల్లల భవిష్యత్ బాగుంటుంది.హరీష్

## వినుకొండ 10వ వార్డులో జీవీకి మద్దతుగా హరీష్ ఇంటింటా ప్రచారం



వినుకొండ మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పిల్లల భవిష్యత్ కోరుకునే వారందరి ఓటు ఈ ఎన్నికల్లో కూటమికే వేయాలని కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు తనయుడు హరీష్ బాబు అన్నారు. తండ్రి గెలుపు కోసం పట్టణం లోని ఏబీమ్ కాంపౌన్డ్‌లో హరీష్ బాబు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు ఆకాంక్షలతో ఉద్యోగాలు వస్తాయని పిల్లల్ని చదివి స్తుంటే గడిచిన మూడేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వని జగన్ ప్రభుత్వాన్ని ఏమనాలిఅని,మళ్లీ వాళ్లకు ఓటెందుకు వేయాలని ప్రశ్నించారు.10వ వార్డు బూత్ నంబర్లు 190,191 పరిధిలో నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు.నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా మహిళలు ఎక్కువగా పాల్గొనడం పట్ల చాలా ఆనందంగా ఉందని తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో 4 పథకాలు మహిళలకు సంబంధించినవే ఉన్నాయని,అందుకే ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని, తెలుగుదేశం పార్టీ రావాలని కసిగా పనిచేస్తున్నారన్నారు.

పిల్లల భవిష్యత్తు కోసం అందరూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని తెలిపారు.గత ఎన్నికల్లో అలివిగాని హామీలిచ్చిన బొల్లా ఈ అయిదేళ్లలో అవినీతి చేయడం తప్ప వాటిని నెర వేర్చే పనికి మాత్రం పూనుకోలేదన్నారు. తంగిరాల డ్యామ్ నిర్మాణం,ఇంజినీరింగ్ కళాశాల తీసు కొస్తానని హామీ ఇచ్చి తీసుకురాలేదన్నారు.హామీల అమల్లో ఎమ్మెల్యే బొల్లా వైఫల్యాలే ఇప్పుడు జీవీ ఆంజనేయులు గెలుపుబాటలుగా మారాయన్నారు. ఈసారి అవకాశం ఇస్తే జీవీ వినుకొండ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారని స్పష్టం చేశారు.వరికపూడిశెల పూర్తి చేస్తామని యువగళం పాదయాత్రలో శిలాఫలకం వేసి మరీ లోకేశ్ కూడా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తాగు, సాగునీటి కష్టాలను తీర్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తారని తెలిపారు.అనంతరం గడపగడపకు తిరిగి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలన పై ప్రజలకు అవగాహన కల్పించారు. నేను వెంట తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అభివృద్ధికి సహకరించండి

వినుకొండ మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని వినుకొండ మండలం లోని ఉమ్మడివరం, చెట్టుపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ, ప్రజలను ఉద్దేశించి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందాలన్నా, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న మరల వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. వారితో పాటు మండల,గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి సహకరించండి

వినుకొండ మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని వినుకొండ మండలం లోని ఉమ్మడివరం, చెట్టుపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల ప్రచారం లో భాగంగా గ్రామాలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ,ప్రజలను ఉద్దేశించి పూర్తిస్థాయిలోసంక్షేమ పథకాలు అందాలన్నా, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న మరల వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. వారితో పాటు మండల,గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో సామాజిక విప్లవం

**-కులగణన ద్వారా బీసీలకు న్యాయం**
**-కులగణనను వ్యతిరేకించిన బీజేపీతో టీడీపీ జట్టు**
**-విలేకరుల సమావేశంలో విశ్రాంత జస్టిస్ వి.ఈశ్వరయ్య**




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో ఆంధ్రప్రదేశ్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సామాజిక విప్లవం జరుగుతోందని విశ్రాంత హైకోర్టు చీఫ్ జస్టిస్, జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వి.ఈశ్వరయ్య తెలిపారు. గుంటూరు వెల్‌కం హోటల్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా దేశంలో ఇంకా వెనుకబడిన వర్గాల వారికి పూర్తి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేది సమాజంలో అందరికీ సమానంగా అమలు జరగడం లేదన్నారు. తాను నేషనల్ బీసీ కమిషన్ చైర్మన్‌గా దేశంలో అన్ని రాష్ట్రాలు తిరిగి బీసీల స్థితిగతులపై అధ్యయనం చేశానని చెప్పారు. కులగణన చేయడానికి కూడా ఇష్టపడని బీజేపీతో రాష్ట్రంలో తెలుగుదేశం, దాని మిత్రపక్షాలు జోడీ కట్టాయన్నారు. సీఎం జగన్ కులగణన ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఎన్నికల కారణంగా తాత్కాలికంగా ఆగినప్పటికీ, నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కులగణన తిరిగి ప్రారంభించి, పూర్తి చేస్తారన్న నమ్మకం ఉందన్నారు.

**విద్య ద్వారానే అణగారిన వర్గాల అభ్యున్నతి**

ఏపీలో విద్య, వైద్య రంగాలకు ఏపీ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయించి ప్రభుత్వ బడులు, ఆస్పత్రులను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దడం హర్షణీయమన్నారు. విద్య ద్వారానే అణగారిన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. ఏపీ సీఎం జగన్‌ను అత్యుత్తమ ప్రమాణాలు కలిగిన ఇంగ్లీష్ మీడియం విద్యను సామాన్యులకు కూడా అందించడాన్ని పెత్తందారీ వర్గాలు సహించలేక పోతున్నాయన్నారు. ఏపీలో సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ పథకాల కారణంగా పేదల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. పేదలకు సంక్షేమం చేస్తుంటే పంచిపెడుతున్నారని కొన్ని పార్టీలు హేళనగా మాట్లాడాయని, అది పంచిపెట్టడం కాదని, మానవ వనరుల మీద ప్రభుత్వం పెట్టే పెట్టుబడిగా దానిని భావించాలన్నారు. ఇది కూడా పెత్తందారులకు కంటగింపుగా ఉందన్నారు. అందుకే పెత్తందారీ పార్టీలన్నీ ఒకే గూటికి చేరాయన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికలు పెత్తందారులకు, పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధమని అన్నారు.

**బీజేపీతో టీడీపీ జత కట్టడం శోచనీయం**

బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని అంబానీ, అదానీలకు అప్పగించేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లు కూడా ఎత్తివేయాలని బీజేపీ యత్నిస్తోందని, అందులో భాగంగానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ప్రవేశపెట్టిందన్నారు. ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేస్తామని ఇప్పటికే ప్రకటించారన్నారు. అటువంటి బీజేపీతో రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు జత కలవడం శోచనీయమన్నారు.

**ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం**

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, వాస్తవానికి అది చాలా మంచి చట్టమని విశ్రాంత జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. బ్రిటీష్ కాలం నాడు చేసిన సర్వే రికార్డులే ఇప్పటికీ మన దేశంలో ప్రామాణికంగా ఉన్నాయని, దీనివలన తరతరాలుగా భూ వివాదాలు కొనసాగుతున్నాయని, ఈ కారణంగా ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. సీఎం జగన్ వందేళ్ల తర్వాత తొలిసారిగా రాష్ట్రంలో భూ సర్వే చేపట్టడం గొప్ప విప్లవాత్మక చర్య అని అన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్టు జగన్ గ్యారంటీగా చెప్పవచ్చని కితాబు ఇచ్చారు. సమావేశంలో హైకోర్టు న్యాయవాది రాగూర్ యాదవ్, న్యాయవాది పోకల వెంకటేశ్వరరావు, బీసీ నాయకుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దుర్మార్గాలకు పాల్పడే జగన్ రెడ్డిని ఓడిద్దాం

**ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యలు**

**ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ**



సత్తెనపల్లి,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో న్యాయాలు అక్రమాలు చేస్తూ సృష్టించిన వారిపై దాడులకు దిగుతూ దుర్మార్గాలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ని ఓడించాలని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గ ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కన్నా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సత్తెనూరు పట్టణంలో వ్యాపారలస్తులందరూ నరకయాతన అనుభవిస్తున్నారని, వ్యాపారం చేసుకోవాలంటేనే జే టాక్స్ భరించలేక వేలాది మంది వ్యాపారస్తులు వేధింపులకు గురవుతున్నారనీ పేర్కొన్నారు. ఆర్యవైశ్యులపై ఆంధ్రప్రదేశ్‌లో దాడులు జరుగుతున్నాయి. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తున్నారు. గడచిన ఐదు సంవత్సరాలలో వ్యాపారం వృద్ధి అనేది లేదు. మరలా తిరిగి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలన్నా, వ్యాపారాలు కలకలలాడుతూ ఉండాలన్నా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం రావాల్సిందేనని అన్నారు.మే 13నజరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి శాసనసభ్యుడిగా నన్ను పార్లమెంట్ సభ్యుడిగా శ్రీకృష్ణదేవరాయల్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు, వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు ఆర్యవైశ్య సంఘం నాయకులు, పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేబ్రోలు వద్ద పెట్రోల్ బంకులో కూపన్లు పట్టివేత

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో ఆదివారం ఉదయం ఎన్నికల విధులలో భాగముగా అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో చేబ్రోలు మండలం తనిఖీలు జరిగాయి. డిస్ట్రిక్ట్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీము, పొన్నూరు నియోజకవర్గ. ఎఫ్ ఎస్ టి టీము అంత కలిసి నారకోడూరు నుండి చేబ్రోలు వెళ్ళే మార్గం లో ఉన్న సురేంద్ర ఆయిల్ పెట్రోల్ బంక్ ను తనిఖీ చేశాను. ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన ర్యాలీకి వెళ్ళు ద్విచక్ర వాహనాలకు కూపన్ లు తీసుకొని ఒక్కొక్క కూపన్ కి రూ.200 రూలు పెట్రోల్ ను కొడ్తున్నట్లుగా గుర్తించారు. సదరు బంక్ లో పరిశీలించి 374 కూపన్ లు సీజ్ చేశారు . సదరు విషయమై అసిస్టెంట్ కలెక్టరు మాట్లాడుతూ అలా కూపన్లు తీసుకుని పెట్రోల్ పోయడము ఎన్నికల నియమావళి ఉల్లంఘన అవుతుందని అది చట్ట వ్యతిరేక చర్య అవుతుంది కాబట్టి బంక్ మేనేజర్ ను అదుపులోకి తీసుకోవాల్సినది గా పొన్నూరు నియోజకవర్గ ఎఫ్ ఎస్ టి. టీము ఇన్చార్జి వెంకటరావు నీ ఆదేశించారు. ఈ తనికి మొత్తుము ఎఫ్ ఎస్ టి నందు గల వీడియో రికార్డు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్,ఎక్సైజ్ ఎస్సై మహమ్మద్ ఆసిఫ్, ఏఎస్ఐ అజీజ్ రెహమాన్ , జీఎస్టి ఆఫీసర్ వైఎస్ నాగేశ్వరావు, ఆర్టీసీ ట్రాఫిక్ సూపర్ వైజర్ శ్రీనివాస రెడ్డి , కానిస్టేబుల్స్ మాచర్ల సైదులు, దేవా భిక్షం పాల్గొన్నారు.



# ప్రతి రైతుకు ఐదు ఏళ్లలో లక్ష ఇస్తాం: జీవీ ఆంజనేయులు

**బొల్లాపల్లి మండలం కండ్రికలో మక్కెనతో కలిసి జీవీ ప్రచారం**



వినుకొండ మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ప్రతిరైతుకు అయిదేళ్లలో లక్ష రూపాయలు ఆర్థికసాయం అందజేస్తామని కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు అన్నారు.ఎన్నికల ప్రచారణాలు భాగంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి బొల్లాపల్లి మండలం కండ్రిగ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ అన్నదాత పథకం కింద ప్రతి సంవత్సరం ఎకరం పొలం ఉన్నా పదెకరాలున్నా 20 వేల రూపాయలు చొప్పున ఐదేళ్లలో లక్ష రూపాయలు ఆర్థికసాయం అందచేస్తామన్నారు. తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కూటమికి మద్దతివ్వాలని స్థానికులను కోరారు.రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్య లన్నీ జగన్ ప్రభుత్వం చేసిన హత్యలేనని ధ్వజమెత్తారు.అందుకే రైతులను ఆదుకోవడానికి,ఆత్మహత్యల నివారణ కోసం చంద్రబాబు గిట్టుబాటు ధర కల్పించబోతున్నారని తెలిపారు. అలానే ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన వారికి నెలకు 1500వేల చొప్పున ఏడాదికి 18 వేలు,50 ఏళ్లు దాటిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు 50 ఏళ్లకే 4 వేల పింఛన్ ఇస్తామన్నారు.వాటికి సంబంధించి అర్హులైన వారి పేర్లు రాసుకోవాలని ఇప్పటికే తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు ఆదేశించామన్నారు. ప్రభుత్వం రాగానే అర్హులైన అందరికీ పింఛన్లతో పాటు ఇల్లు లేని వారికి రెండు సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు కూడా నిర్మించి ఇస్తామన్నారు.పేదలకు 3 సెంట్ల స్థలం ఇచ్చి నెంబర్ వన్ ఎన్టీఆర్ కాలనీలు వేస్తామన్నారు. తెలుగుదేశం అంటే బీసీలు,బీసీలంటే తెలుగుదేశం అని అన్నారు.వారికోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామన్నారు. ఎమ్మెల్యే బొల్లా పుణ్యమా అని బ్రాందీ, విస్కీ ఎక్కడా చూసిన దొరుకుతున్నా మంచినీళ్లు మాత్రం దొరకడం లేదని ఎద్దేవా చేసిన ఆయన ఇంటింటికీ మంచినీటిని ఇచ్చే శాశ్వత తాగునీటి పథకాన్ని పూర్తిచేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ ఖర్చులతోనే ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇప్పించి ప్రతిరోజూ మంచినీరు సరఫరా చేస్తామన్నారు.తర్వాత మాట్లాడి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ జీవి,లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపిస్తే ఈ ప్రాంత తాగు, సాగునీటి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.కష్టాల్లో ఉన్నామని ఎవరొచ్చినా ఆర్థికసాయం చేసే మంచి మనిషి ఆంజనేయులు అని తెలిపారు. ఎమ్మెల్యే బొల్లా ఈ ఐదేళ్లలో వినుకొండలో ఎక్కడైనా ఎవరికైనా ఇల్లు గానీ రాయితీ రుణాలు గానీ సైడ్ కాల్వలు గానీ కట్టారా అని ప్రశ్నించారు. పైగా రైతులు గిట్టుబాటు ధర అడిగితే జైలులో మాత్రం పెట్టిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నాలు చేస్తుంటే తాలకాయలు పగులకొట్టిస్తారని, పోలీసులను అడ్డం పెట్టుకొని కక్ష తీర్చుకుంటారని దుయ్యబట్టారు.సేవ చేయాల్సిన బాధ్యత తమపై ఉంది తప్ప అహంకారంతో తానే చేశానని అనడం తగదన్నారు. బొల్లాపల్లి మండలంతో పాటు వినుకొండ పట్టణంలోనూ జీవి ఆంజనేయులుకు మెజార్టీ రాబోతుందన్నారు మక్కెన. నిజానికి నామినేషన్ కార్యక్రమం రోజే జీవీ ఆంజనేయులు గెలుపు ఖాయమైందని,బూతుల ఎమ్మెల్యేను 13న జరిగే పోలింగ్‌లో ఓటు అనే బెత్తంతో ప్రజలు 2బాదులు బాది నరసరావుపేట పంపించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.